


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 02-09-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 283 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## నేడు ఆదిత్య ఎల్-1 ప్రయోగం



న్యూఢిల్లీ : చంద్రయాన్ -3 విజయవంతమైన తర్వాత ఇస్రో మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ఈసారి సూర్యునిపై ఇస్రో ప్రయోగం చేయనుంది. సూర్యుడిపై అధ్యయనం చేయడానికి అంతరిక్ష ఆధారిత తొలి భారతీయ అబ్జర్వేటరీ ఆదిత్య ఎల్ -1 ప్రయోగానికి 11.50కి పిఎస్ఎల్వి-సి57 ప్రయోగం ప్రారంభించనున్నట్లు ఇస్రో తెలిపింది. ఈ ప్రయోగానికి సంబంధించి లాంచ్ రిహార్సల్స్, వాహన అంతర్గత తనిఖీలు అన్నీ ఇప్పటికే పూర్తయ్యాయని ఇస్రో శుక్రవారం వెల్లడించింది. ఈ ప్రయోగంలో సూర్యుని వివరణాత్మక అధ్యయనం కోసం ఏడు వేర్వేరు పేలోడ్‌లను కలిగి ఉంటుంది. వీటిలో నాలుగు పేలోడ్‌లు సూర్యుని నుండి వచ్చే కాంతిని గమనిస్తాయి. మిగిలిన మూడు ప్లాస్మా మరియు అయస్కాంత క్షేత్రాలను కొలుస్తాయి. ఆదిత్య ఎల్-1లో అతిపెద్ద సాంకేతిక సవాల్‌గా

తరువాయి 2లో..

# రైతులకు తోడుగా నిలబడే ప్రభుత్వం

### భూమి లేని పేదలకు అండగా ఉంటాం

### రాష్ట్రంలో అర్హులైన 1,46,324 మంది కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా క్రింద రూ 109.74 కోట్లు విడుదల

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



గుంటూరు, (విజయభాను న్యూస్) : దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు కూడా తోడుగా నిలబడే ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. భూమి లేని పేదలకు సైతం తమ ప్రభుత్వం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారాయన. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా తొలి విడుత నిధుల జమ కార్యక్రమం జరిగింది. "దేవుడి దయతో ఇవాళ రెండు మంచి కార్యక్రమాలకు ఇక్కడి నుంచి శ్రీకారం చుడుతున్నాం.

అందులో మొదటిది కౌలు రైతులకు సంబంధించి.. వారితో పాటు దేవాదయ శాఖ భూములు కౌలు చేసుకుంటున్న రైతులకు కూడా 2023-24 తొలివిడత పెట్టుబడి సాయం రూ.7,500 అందిస్తున్నాం. రెండో మంచి కార్యక్రమం.. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీగా ఆ సీజన్‌లో జరిగిన నష్టాన్ని.. ఆ సీజన్ ముగిసేలోపే పరిహారం రైతన్నల చేతులో

తరువాయి 2లో..

### ఉన్నతాధికారులకు కేంద్రం

## కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం లోక్ సభ, శాసన సభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం కోసం ప్రయత్నాలు ప్రారంభించిన నేపథ్యంలో ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరుగుతున్నందువల్ల ఈరోజుల్లో ఢిల్లీ నగరంలోనే ఉండాలని ప్రభుత్వం వీరిని ఆదేశించింది. కేబినెట్ కార్యదర్శులు, వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు ఢిల్లీలోనే ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రధాన మంత్రి కార్యాలయం అనుమతి లేకుండా నగరం విడిచి వెళ్లరాదని తెలిపింది. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ గురువారం ఇచ్చిన ట్వీట్‌లో, పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు సెప్టెంబరు 18 నుంచి 22 వరకు జరుగుతాయని తెలిపారు. 17వ లోక్ సభలో 13వ సెషన్, రాజ్య సభ 261వ సెషన్ జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాల్లో ఐదు సిట్టింగ్స్ ఉంటాయన్నారు. అమృత కాలంలో పార్లమెంటులో సత్ఫలితాలిచ్చే చర్చల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.

'ఒక దేశం-ఒకేసారి ఎన్నికలు' బిల్లు ఆమోదం పొందాలంటే పార్లమెంటులో మూడింట రెండొంతుల మంది ఎంపీలు మద్దతు ఇవ్వాలి. అదేవిధంగా దేశంలోని 50 శాతానికిపైగా రాష్ట్రాలు ఆమోదం తెలపాలి. అయితే ఈ ప్రత్యేక

తరువాయి 2లో..

## 'ఒకేదేశం ఒకే ఎన్నికలు' ..

### మాజీ రాష్ట్రపతి నేతృత్వంలో కమిటీ



న్యూఢిల్లీ : 'ఒకే దేశం- ఒకే ఎన్నికలు' ప్రతిపాదనపై కేంద్రం ఓ కమిటిని నియమించినట్లు కీలక వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఈ కమిటీ ఏర్పడినట్లు సమాచారం. సంబంధిత ప్రతిపాదనపై అధ్యయనం నిర్వహించి నివేదిక సమర్పించాల్సిందిగా కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. సెప్టెంబరు 18 నుండి 22 వరకు (ఐదు రోజుల పాటు) పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

తరువాయి 2లో..

# లోక్‌సభ ఎన్నికల్లో కలిసే పోటీ..

## 'ఇండియా' కూటమి తీర్మానం

ముంబయి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార ఎన్డీయేను ఢీకొట్టేందుకు ఏర్పాటైన 'ఇండియా' కూటమి మూడో సమావేశం ముంబయిలో రెండో రోజు భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 28 పార్టీలకు చెందిన అగ్రనేతలు హాజరైన ఈ కీలక భేటీలో వచ్చే ఎన్నికల నాటికి ఉమ్మడి పోరుకు చేయాల్సిన సన్నద్ధతపై సమాలోచనలు జరిపారు. లోక్‌సభకు ముందస్తు ఎన్నికలు జరుగుతాయనే ఊహాగానాల మధ్య వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కలిసే పోటీ చేయాలని కూటమిలోని పార్టీలు తీర్మానం చేశాయి. ఇందులో భాగంగా 14 మందితో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కూటమికి సంబంధించి అత్యున్నత నిర్ణయాలు తీసుకొనే కమిటీగా ఇది వ్యవహరించనుంది.

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సాధ్యమైనంత వరకు కలిసి పోటీ చేయాలని 'ఇండియా' కూటమిలోని పార్టీలు తీర్మానించాయి. వివిధ రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటు ప్రక్రియ తక్షణమే ప్రారంభించనున్నట్టు ఈ మేరకు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశాయి. సహకార స్ఫూర్తితో త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్టు ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశంలోని ప్రజా సమస్యలపై వివిధ ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు. అలాగే, వివిధ భాషల్లో "భారత్ ఏకమవుతోంది.. ఇండియా గెలుస్తుంది" అనే థీమ్‌తో ప్రచార వ్యూహాలను సమన్వయం చేసుకొని పనిచేయనున్నట్టు పేర్కొంది. సెప్టెంబర్ 30 నాటికి సీట్ల సర్దుబాటు అంశాన్ని కొలిక్కి తెచ్చేందుకు పనిచేయనున్నట్టు సమాచారం.

'ఇండియా' కూటమి సమన్వయ కమిటీలో కాంగ్రెస్ నుంచి కేసీ వేణుగోపాల్, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, టీఆర్ బాలు (డీఎంకే), ఆర్జేడీ నుంచి తేజస్వీ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ నుంచి అభిషేక్ బెనర్జీ, శివసేన




నుంచి సంజయ్ రౌత్, జారండ్ సీఎం హేమంత్ సోరెన్, ఆప్ నేత రాఘవ్ చద్దా, సమాజ్ వాదీ పార్టీ నుంచి జావేద్ అలీ ఖాన్, జేడీయూ నుంచి లలన్ సింగ్, సీపీఐ నేత డి.రాజా, నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి ఒమర్ అబ్దుల్లా, పీడీపీ నుంచి మెహబూబా ముఫ్తీ, సీపీఎం పార్టీ నేత పేరు ఇంకా ఖరారు కాలేదని సమాచారం. ఈ అత్యున్నత నిర్ణాయక కమిటీ తక్షణమే సీట్ల పంపకాలపై కసరత్తు ప్రారంభించనుంది.

### అయ్యన్నను అక్రమంగా అరెస్ట్ చేసి

## కక్ష సాధిస్తున్నారు



అమరావతి: మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడి అరెస్ట్‌పై తెదేపా అధినేత చంద్రబాబు మండిపడ్డారు. అక్రమ కేసులతో పోలీసులు ఆయన్ను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే అరెస్ట్ చేస్తారా అని నిలదీశారు. "పోలీసులే ప్రతిపక్ష నేతలను కిడ్నాప్ చేసే దారుణ పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. ప్రభుత్వాన్ని ప్రశ్నించే అయ్యన్నను అక్రమంగా అరెస్ట్ చేసి కక్ష సాధిస్తున్నారు. అసమర్థ, మాఫియా పాలకులను విమర్శించక ఏం చేస్తారు? అలా అయితే మంత్రులు, వైకాపా నేతలు చేసే వ్యాఖ్యలకు వారిని జీవితాంతం జైల్లో పెట్టాలి. ధైర్యం ఉంటే విమర్శలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. జగన్ తప్పుల్లో పోలీసులు భాగస్వాములైతే భారీ మూల్యం చెల్లించక తప్పదు" అని చంద్రబాబు హెచ్చరించారు.

నిరంకుశ పాలనకు పరాకాష్ఠ: అచ్చెన్న

అయ్యన్న అరెస్ట్ జగన్

తరువాయి 2లో..

### కౌలు రైతులకు వైఎస్ఆర్

# రైతు భరోసా పంపిణీ

### జిల్లాలో అర్హులైన 28 మంది కౌలు రైతులకు రూ.2.10 లక్షల లబ్ది



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జిల్లాలో వరుసగా ఐదో ఏడాది మొదటి విడతగా కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా పథకం విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వె.యస్.జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి వరుసగా 5వ ఏడాది మొదటి విడతగా కౌలు రైతులకు రూ.7500 చొప్పున 1,46,324 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ భూములు సాగుదారులకు కలిపి రూ. 109.74 కోట్లు వైఎస్ఆర్ రైతు భరోసా పథకం క్రింద బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా

తరువాయి 2లో..




# కొత్త ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జోగులు




రాజాం (విజయభాను న్యూస్) : రాజాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ పరిధిలో కొత్తగా మంజూరైన వైఎస్ఆర్ ఫించన్లను ఎమ్మెల్యే కంబాల జోగులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. మరో రెండు రోజుల్లో మరో 102 ఫించన్లు రానున్నాయని వెల్లడించారు. లబ్ధిదారులకు అర్హత ఆధారంగా నేరుగా ఫించన్లు అందిస్తున్నామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, వైఎస్ఆర్ సీపీ నేతలు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో అసంపూర్తి పనులను పూర్తి చేయాలి

జగనన్న కాలనీ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రత్యేక కార్యదర్శి మైది



పరవాడ విజయ భాను న్యూస్ :- పరవాడ మండలంలోని వెన్నెల పాలెం గ్రామంలో జగనన్న కాలనీ ని శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాల గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివాన్ మైది వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పైలి శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించారు .ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివాన్ మైది మాట్లాడుతూ జగనన్న కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతను పూర్తి చేయాలని ఆదేశించారు అలాగే కాలనీలోని మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, వెన్నెల పాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పరవాడఉప సర్పంచ్ బండారు రామారావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు ,వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, స్థానిక వైసీపీ నాయకులు పైలరేగారావు, పైల ముత్యాల నాయుడు గృహ నిర్మాణ శాఖ మండల అధికారి రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ షణ్ముఖ, ఆర్ ఇ సి ఎస్ ఏ ఇ శేష సాయి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ గండి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులకు కేంద్రం కీలక ఆదేశాలు

పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం లేదని కొందరు చెప్తున్నారు.

1967 వరకు లోక్ సభ, శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతూ ఉండేవి. 1968-69లో కొన్ని రాష్ట్రాల శాసన సభలను పదవీ కాలం ముగియక మునుపే రద్దు చేయడంతో ఈ విధానానికి గండిపడింది. అదే విధంగా లోక్ సభ పదవీ కాలం ముగియడానికి ఒక ఏడాది ముందే రద్దు చేసి, 1971లో మధ్యంతర ఎన్నికలను నిర్వహించారు.

2014 లోక్ సభ ఎన్నికల ప్రణాళికలో బీజేపీ ఇచ్చిన హామీల్లో 'ఒక దేశం-ఒకేసారి ఎన్నికలు' కూడా ఉంది. నేరగాళ్లను నిర్మూలించేందుకు ఎన్నికల సంస్కరణలను తీసుకొస్తామని హామీ ఇచ్చింది. ఒకేసారి ఎన్నికలను నిర్వహించడం వల్ల రాజకీయ పార్టీలతోపాటు ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుందని, దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా స్థిరత్వం లభిస్తుందని తెలిపింది.

## శ్రీ గాయత్రీ దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ జ్యోతి స్వరూప అన్న ప్రసాదం వితరణ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖ దక్షిణ నియోజకవర్గం 38వ వార్డు లక్ష్మీ టాకీస్ దగ్గర ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ గాయత్రీ దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ జ్యోతి స్వరూప అన్న ప్రసాదం వితరణ జరిగింది ఈ కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం దక్షిణ నియోజకవర్గం అధ్యక్షులు పిల్ల నూకరాజు అధ్యక్షతన జరుగుగా ముఖ్య అతిథులుగా ట్రస్ట్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్ హరిత దంపతుల చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు పి సన్యాసి రావు మాజీ కార్పొరేటర్ మరియు బీసీ నాయకురాలు ఆలేటి హేమలత దేవుడు ఏ శ్రీనివాస్ కే బాబు రావు కె నాగేశ్వర్ రావు వి అప్పలరాజు ఎస్ శ్రీహరి మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ గాయత్రి దేవి చారిటబుల్ ట్రస్ట్ 2008లో స్థాపించబడిందని ఈ టెస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నామని కరోనా ముందు వరకు వారంలో రెండు పర్యాలు అన్నదాన కార్యక్రమం చేసేవారని తిరిగి శ్రావణ శుక్రవారం నాడు అన్నదానం పునర్ ప్రారంభించామని ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరం చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఈ సందర్భంగా మాకు సహాయ సహకారాలు అందించిన దేవస్థానం అధ్యక్షులు పోలవరపు సన్యాసిరావు కి వారి సభ్యులకు అందరికీ ధన్యవాదాలు అలాగే త్వరలోనే ఇక్కడ మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు దేవస్థాన అధ్యక్షులు పోలవరపు సన్యాసిరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ శ్రావణ మాసంలో విశేషా అలంకారాలతో అమ్మవారిని ఇక్కడ పూజిస్తామని వేల సంఖ్యలో భక్తులకు వచ్చి పూజలు చేస్తారని ఈ అమ్మవారి విగ్రహం అతి పురాతనమైనదని అలాగే వచ్చే శుక్రవారం ఆఖరి వారం కావడం చేత 5000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని తెలియజేశారు

# అతిపెద్ద పుస్తకంలో తేజేశ్వర రావుకు స్థానం

గుర్తింపు పత్రాన్ని అందించిన గిన్నిస్ బుక్ నిర్వాహకులు
శుభాకాంక్షలు తెలిపిన ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ప్రపంచంలోనే అతిపెద్ద పుస్తక రచనలో భాగస్వామిగా నిలచిన ఏయూ రసాయన శాస్త్రం విభాగం పరిశోధక విద్యార్థి డాక్టర్ వూన్న తేజేశ్వర రావును గిన్నిస్ బుక్ నిర్వాహకులు అభినందించారు. తమిళనాడుకు చెందిన ఈ ఎస్ఎన్ పబ్లికేషన్స్ సంస్థ 1,00,100 పేజీలతో 19.34 అడుగుల ఎత్తు కలిగిన 'వరల్డ్ 2023 వైడ్ అవుట్‌కమ్స్ ఆన్ రీసెర్చ్ అండ్ లేటెస్ట్ డెవలప్‌మెంట్స్' పుస్తకాన్ని తీర్చిదిద్దింది. ఈ పుస్తకంలో తేజేశ్వర రావు దాదాపు వెయ్యిపేజీలతో కూడిన 25 చాప్టర్స్‌ని రచించి ఇవ్వడం జరిగింది. దీనిని పరిశీలించిన గిన్నిస్ బుక్ నిర్వాహకులు తేజేశ్వర రావును ప్రత్యేకంగా అభినందించారు. సర్టిఫికేట్, మెడల్‌ను ఇటీవల చెన్నయ్‌లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు.

ఏయూకు అనుబంధంగా ఉన్న ఎం.వి.ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో రసాయన శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న తేజేశ్వర రావును ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల కరాస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చారిటీ బాక్సు ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం



విశాఖపట్నం, సెప్టెంబర్ 1, 2023 : 'చారిటీ బాక్సు' ఆధ్వర్యంలో నగరంలోని పలు చోట్ల శుక్రవారం నిరుపేదలకు అన్నదానం చేశారు. పెదవాల్తేరులోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహం, కొమ్మాది జంక్షన్లో గల అంధుల ఆశ్రమం, బీచ్ రోడ్లో గల నిరాశ్రయులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటీ బాక్సు సంయుక్త కార్యదర్శి కొంతం శివాజీ ప్రసాద్ మాట్లాడుతూ అన్నార్తులకు, అభాగ్యులకు సేవ చేయడం అనేది పూర్వజన్మ సుకృతం అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టినప్పుడు కలిగే ఆనందం మాటల్లో వర్ణించలేమన్నారు. అది అనుభవిస్తే గానీ తెలియదన్నారు. ఈరోజు 'సరయు' మూడో జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా సేవే పరమావధిగా చారిటీ బాక్సు ముందుకు సాగుతోందన్నారు. ఇటీవల ప్రకాశం జిల్లాలో దివ్యాంగుడికి నలభై వేలు ఖర్చు పెట్టి ఎయిర్ ఫిల్లింగ్ మిషన్ అందజేశామన్నారు. నగరంలోని ఎంవీపీ కాలనీలో ఒక నిరుపేదకు కుట్టు మిషన్ ఇచ్చామన్నారు.

ఈ సందర్భంగా చారిటీ బాక్సు సభ్యురాలు మదీనా బీబీ (మున్నీ) మాట్లాడుతూ చారిటీ బాక్సు ద్వారా ఏదో ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా.. వివిధ జిల్లాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అమలాపురంలో కొప్పుల భాస్కరరావు ఆధ్వర్యంలో నెలలో రెండు రోజులు అన్నదానం జరుగుతుందన్నారు. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు ఇతరత్రా కార్యక్రమాలు ఉన్నప్పుడు సభ్యుల స్పందన అద్వితీయమన్నారు. సభ్యుల సేవా నిరతి ఎనలేనిదన్నారు. దయాగుణం, సేవాభావమే చారిటీ బాక్సును ముందుకు నడిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, లక్కోజు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేదరవీధిలో క్లోరినేషన్



రాజాం (విజయభాను న్యూస్) : పట్టణ పరిధిలో మేదరవీధిలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయ శానిటరీ ఇనెస్పెక్టర్ సీహెచ్.ప్రసాద్ క్లోరినేషన్ కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ జ్వరాలు ప్రబలకుండా .జాగ్రత్తలు తీసుకుంటున్నామనివెల్లడించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# రైతులకు తోడుగా నిలబడే ప్రభుత్వం

పెడుతున్నాం.

దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు కూడా తోడుగా నిలబడే ప్రభుత్వం బహుశా ఎక్కడా లేదేమో. ఏ వ్యవసాయ భూమి లేని నా ఎస్సీ, ఎస్టీ, బీసీలు.. ప్రతీ వాళ్లకు నా అని సంభోదిస్తూ అందరికీ అండగా నిలబడుతున్న ప్రభుత్వం ఇది. అందులో భాగంగానే ఈరోజు కౌలు రైతులుగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రైతులకు అండగా నిలబడుతున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా అరణ్యభూములు సైతం సాగు చేసుకునే గిరిజనులకు తోడుగా ఉండే కార్యక్రమం ఇది" అని సీఎం జగన్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో.. 1,46,324 మంది కౌలు రైతులకు రూ.109.74 కోట్లు జమ చేస్తున్నాం. దేశంలోనే తొలిసారిగా కౌలు రైతులతో పాటు దేవదాయ, అటవీ భూములను సాగు చేస్తున్న వాస్తవ సాగుదారులకు కూడా వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తోంది. పంట హక్కు సాగు పత్రాలు పొందిన వారిలో అర్హులైన.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలుదారులు, అలాగే.. దేవదాయ భూమిులను సాగు చేస్తున్న రైతులకు సాయం పంపిణీ చేస్తోంది. 2023-24 సీజన్‌కు సంబంధించి తొలి విడత పెట్టుబడి సాయం ఇది అని తెలియజేశారాయన.

50 నెలల కాలంలో 5,38,227 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలుదారులు, 3,99,321 మంది అటవీ భూమి సాగుదారులకు (ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు) మొత్తం రూ.1,122.85 కోట్ల పెట్టుబడి సాయం అందించింది(నేటి సాయంతో కలిపి). ఇక మొత్తంగా వైఎస్సార్ రైతు భరోసా ద్వారా అందరికీ కలిపి ఇప్పటి వరకు పథకం ద్వారా 52.57 లక్షల రైతు కుటుంబాలకు రూ.31,005.04 కోట్ల మేర పెట్టుబడి సాయాన్ని నేరుగా వాళ్ల ఖాతాల్లో జమ చేయగలిగామని అందించామని సీఎం జగన్ తెలిపారు.

సీఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర హెక్టారులోపు ఉన్న రైతులు దాదాపు 60 శాతం ఉన్నారు. ఒక హెక్టారు దాకా దీన్ని తీసుకుపోతే 60 శాతా కాస్తా 70 శాతం పైచిలుకు దాకా పోతోంది. రూ.13,500 పెట్టుబడి సాయంగా ఇస్తున్నాం. ఈ సొమ్ము 60 శాతం మంది రైతులు అందరికీ 80 శాతం పంటలకు 80 శాతం పెట్టుబడి సాయంగా అందుతోంది. దీని వల్ల వాళ్లు బయట అప్పులు చేసుకోవాల్సిన అవసరం రాదు. కరెక్టుగా మేలో రూ.7,500, అక్టోబర్‌లో రూ.4 వేలు, సంక్రాంతికి రూ.2 వేలు ఇస్తున్నాం. పంట వేసే టయానికి, కోసేటప్పుడు వాళ్ల చేతిలో డబ్బులు పడే సరికి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి నష్టపోకుండా వ్యవసాయం చేయగలిగే పరిస్థితి వచ్చింది. వైఎస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ అనే ఒక్క కార్యక్రమం ద్వారా రూ.13,500 అన్నది హెక్టారులోపు ఉన్న 70 శాతం మంది రైతులకు ఎంతో మేలు చేస్తోంది. ఇన్‌పుట్‌సబ్సిడీకి సంబంధించి మొన్న వర్షాల వల్ల గోదావరి, భారీ వరదలు వచ్చాయి. ఈ సీజన్ ముగిసేలోగానే 4,879 హెక్టార్లలో రకరకాల పంటలు ఆగస్టులోపు నష్టపోయిన 11,373 మంది రైతులకు ఇన్‌పుట్‌సబ్సిడీగా ఈరోజు రూ.11 కోట్లు వాళ్ల చేతిలో కరెక్టుగా సమయానికి పెట్టడం జరుగుతోంది.

ఈ గొప్ప కార్యక్రమం ద్వారా రూ.1,977 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా ఇస్తూ రైతు నష్టపోకుండా చేయి పట్టుకొని నడిపించే కార్యక్రమం చేశాం. దాంతోపాటు ఇప్పటికే 38 కోట్లు ఫ్లడ్ రిలీఫ్‌లో భాగంగా వాళ్లందరికీ సాయం చేశాం. వరదల వల్ల నష్టపోయిన రైతన్నలకు నారుమడులు, నాట్లు వేసిన పొలాల రైతులందరికీ వెనువెంటనే వారిని ఆదుకుంటున్నాం. పంటలు వేసుకొనేందుకు 80 శాతం రాయితీతో వరి విత్తనాలు ఆర్బీకేల ద్వారా ఇప్పటికే సరఫరా చేసి తోడుగా నిలబడగలిగాం. రైతుల పక్షపాత ప్రభుత్వంగా ఈ 50 నెలల కాలంలోనే ఎలాంటి విప్లవాత్మక మార్పులు మన రాష్ట్రంలో చూడగలిగాం అని గమనిస్తే.. కళ్ల ఎదుటనే కనిపించే కొన్ని విషయాలు మీ అందరికీ అర్థమయ్యేట్లుగా చెప్పదలచుకున్నా. ఇంతకుముందు ఎప్పుడూ జరగని విధంగా ప్రతి గ్రామంలోనూ ఆర్బీకే వ్యవస్థ మన కళ్లెదుటే కనిపిస్తోంది. గ్రామ స్థాయిలో సచివాలయం, పక్కనే 10,778 ఆర్బీకేలు ఏర్పాటయ్యాయి. అక్కడే అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్ ఉంటారు. సహాయ సహకారాలు అందిస్తూ, చేయి పట్టుకొని నడిపిస్తున్నారు. బ్యాంకింగ్ సేవలు, కియోస్క్ అక్కడే ఉంది. కల్తీ లేని విత్తనాలు, ఎరువులు సరఫరా చేసే గొప్ప వ్యవస్థ. ఈక్రాప్ వ్యవస్థ అమలవుతోంది. ఏ పంట ఎవరు వేశారనే ఫిజికల్ డిజిటల్ అక్నాలెడ్జ్‌మెంట్ తెస్తున్నాం. సోషల్ ఆడిట్‌లో డిస్‌ప్లే అవుతోంది. మంచి జరగకుంటే ఎలా కంప్లయింట్ చేయాలనేది అక్కడే రాసుంది. వెంటనే రీ వెరిఫై చేసి నష్టం జరగకుండా చేసే కార్యక్రమం జరుగుతోంది. ఆర్బీకేలో కనీస గిట్టుబాటు ధర డిస్‌ప్లే చేసి తక్కువ ధరకు పడిపోతే ఆర్బీకేలు ఇంటర్‌ఫియర్ అయ్యి రైతుకు సాయంగా పంట కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు అయితే ఎంఎస్‌పీ రాని పరిస్థితి నుంచి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాకుండా, గన్నీ బ్యాగ్స్, లేబర్ ట్రాన్స్‌పోర్టు ఖర్చు ఎకరాకు రూ.10 వేల చొప్పున అదనంగా రైతుల చేతుల్లోకి అందుబాటులోకి వస్తోంది. పంట నష్టపోయిన అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే అడుగులు నాలుగేళ్లలో పడ్డాయి. ఏ పంట వేసినా ఈ క్రాప్, ఇన్సూరెన్స్ నమోదవుతోంది. రైతులు కట్టాల్సింది కూడా రాష్ట్ర ప్రభుత్వమే కడుతోంది. రైతులకు ఉచిత పంటల బీమా 9 గంటల పాటు పగటిపూటే ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది.

## 'ఒకేదేశం ఒకే ఎన్నికలు' ..

నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రకటన వెలువడిన మరుసటి రోజే ఈ వార్త వెలువడటం గమనార్హం. ఈ ప్రత్యేక సమావేశాల్లో ఒకే దేశం - ఒకే ఎన్నికలు బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే అంశంపై కేంద్రం నుండి అధికారిక ప్రకటన వెలువడాల్సి వుంది. ఒకే దేశం-ఒకే ఎన్నికలులో భాగంగా దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. మోడీ ప్రభుత్వం పలు మార్లు ఈ అంశం గురించి ప్రస్తావించిన సంగతి తెలిసిందే. 2014 లోక్‌సభ ఎన్నికల కోసం బిజెపి మానిఫెస్టోలో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపాదన కోసం రాజ్యాంగ సవరణ అవసరమని, లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ మూడింట రెండొంతుల మంది సభ్యుల మద్దతు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఐదు రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గడ్, తెలంగాణ, మిజోరాంలలో ఈ ఏడాది నవంబర్-డిసెంబర్‌ల మధ్య అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే వచ్చే ఏడాది మేలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి.

## కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా పంపిణీ

కింద ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిధులు జమ చేసినట్లు తెలిపారు. జిల్లాలో అర్హులైన 28 మంది కౌలు రైతు కుటుంబాలకు వైఎస్ఆర్ రైతు భరోసా క్రింద రూ 2.10 లక్షల లబ్ధి చేకూరిందన్నారు. శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కష్టంలోనూ రైతన్నకు తోడుగా ప్రభుత్వం నిలిచిందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వంగా ఉంటుందని , ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన ఇరువురు కౌలు రైతులు తమ అభిప్రాయాలు తెలియజేస్తూ...పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామానికి చెందిన కోరాడ అప్పలనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ పెట్టుబడులకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వై.ఎస్.ఆర్. రైతు భరోసా రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎంతో పారదర్శకంగా, నిజాయితీగా ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు భరోసాగా నిలుస్తున్నారన్నారు. గతంలో ధాన్యం కొనుగోలులో ఎన్నో అవకతవకలు జరిగాయని ఇలాంటివి రైతు భరోసా కేంద్రాలద్వారా అరికట్టబడ్డాయన్నారు. ఆర్.బి.కె. కేంద్రాల్లో పనిచేసే యువత కూడా అద్భుతంగా పనిచేస్తున్నారన్నారు.

ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయితీకి చెందిన కౌలు రైతు మహంతి రమణ మాట్లాడుతూ తాను కొంత భూమిని తీసుకొని కౌలు చేస్తున్నానని వైఎస్ఆర్ రైతు భరోసా పియం కిసాన్ పథకం కింద అందుతున్న ఆర్థిక సహాయం పంట పెట్టుబడికి సహాయపడుతుందన్నారు. తమలాంటి కౌలు రైతులను ఆదుకొంటున్న వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నరు. అనంతరం జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున 28 మంది కౌలు రైతులకు రూ. 2.10 లక్షలు రైతు భరోసా నమూనా చెక్కును ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్నను అక్రమంగా అరెస్ట్ చేసి కక్ష సాధిస్తున్నారు

నిరంకుశ పాలనకు పరాకాష్ఠ అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నవరం సభలో అయ్యన్న చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. "ప్రజాస్వామ్య మూలాలను జగన్ ధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?"అని అచ్చెన్న మండిపడ్డారు.

## నేడు ఆదిత్య ఎల్-1 ప్రయోగం

ఉండే పేలోడ్ విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనా గ్రాఫ్ (విఇఎల్‌సి) దీన్ని పరీక్షించినట్లు ఇస్రో తెలిపింది. భూమికి 1.5 మిలియన్ దూరంలో ఉన్న లాగ్రాంజియన్ పాయింట్ 1 (లేదా ఎల్1) చుట్టూ ఒక హాలో కక్ష్యలోకి ప్రయోగించబడుతుంది. ఈ కక్ష్య నుంచి సూర్యునికి చేరేందుకు సుమారు నాలుగు నెలలు సమయం పడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ ప్రయోగంలో అంతరిక్ష నౌక సౌర విస్ఫోటనం, సంఘటనలకు దారితీసే ప్రక్రియల క్రమాన్ని గుర్తించడంలో సహాయపడుతుంది. అంతరిక్ష వాతావరణంపై లోతైన అవగాహనకు ఈ ప్రయోగం దోహదం చేయనుందని ఇస్రో వెల్లడించింది. సోలార్ కరోనా యొక్క భౌతిక శాస్త్రం, దాని పని విధానం, సౌర గాలి, ఉష్ణోగ్రత, భూమికి సమీపంలోని అంతరిక్ష వాతావరణం వంటి విషయాలను తెలుసుకునే లక్ష్యాలుగా సన్ మిషన్ ప్రయోగం జరగనుందని ఇస్రో పేర్కొంది.

# ఒక్క టేకు చెట్టును కూడా విక్రయించలేదు

## ఏయూలో ప్రత్యేక స్థలంలో భద్రపరిచారు



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గతంలో ప్రధానమంత్రి బహిరంగసభ నిర్వహించిన సమయంలో భద్రతా చర్యలలో భాగంగా జీవీఎంసీ వారు తొలగించిన టేకుచెట్లను ఏయూ అధికారులు భద్రపరిచారు. వీటిని ప్రత్యేక స్థలంలో భద్రపరచినట్లు ఏయూ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మహ్మద్ ఖాన్ తెలిపారు. ఏయూలో తొలగించిన టేకు చెట్లను ఎవ్వరికీ విక్రయించలేదని తెలిపారు. శుక్రవారం ఏయూ ఇంజనీర్ ఆర్.శంకర రావు, బ్యూటిఫికేషన్ విభాగం డీన్ ఆచార్య జి.వీర్రాజుతో కలసి సిఎస్ఓ టేకు చెట్లు భద్రపరచిన ప్రదేశాన్ని సందర్శించారు. గురువారం వివిధ పత్రికల్లో తొలగించిన టేకు చెట్లు లక్షల రూపాయలు విలువ చేస్తాయని, వాటిని ఎవరికి విక్రయించారు ? ఆ సొమ్ము ఎవరు తిన్నారంటూ ? వార్తలు రావడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసారు. అవగాహన రాహిత్యంతో, అసత్యాలను ప్రచారం చేస్తూ, ఏయూపై విషం చిమ్మేవిధంగా వార్త కధనాలు ప్రచురించడం సరికాదన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని కధనాలు రాయాలని హితవు పలికారు.పటిష్ట భద్రతతో నిరంతరం వీటిని పర్యవేక్షించి, పరిరక్షించడం జరగు తోందని సిఓస్ఓ మహ్మద్ ఖాన్ తెలిపారు. అటవీశాఖ అధికారుల సమక్షంలో తొలగించిన టేకు చెట్లకు నంబర్లు వేసి బధ్రపరచామన్నారు. తొలగింపుకు అవసరమైన అనుమతులకు నిర్ణీత రుసుమును సైతం చెల్లించడం జరిగిందని శానిటేషన్ డీన్ ఆచార్య జి.వీర్రాజు అన్నారు.

# నేడు పరవాడ మండలంలో పర్యటించనున్న మాజీ ఎమ్మెల్యే పంచకర్ల



పరవాడ: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పరవాడ మండలంలో శనివారం నిర్వహించనున్న వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మండలంలో విస్తృతంగా పర్యటించనున్నారని జనసేన పార్టీ నాయకులు బుగుడి రామ గోవిందరావు శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు.శనివారం ఉదయం 9 గంటలకు లంకెలపాలెం జయ ఫంక్షన్ హాల్ నందు మాజీ కార్పొరేటర్ దుల్ల రామునాయుడు, జన సైనికులు ఆధ్వర్యంలో పేదలకు చీరలు,దుప్పట్లు పంపిణీ కార్యక్రమం.మడక పాలెం మడక రమణ , జనసైనికులు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.సాలాపు వాని పాలెం సాలాపు శివ, జనసైనికులు ఆధ్వర్యంలో పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం.తాడి కాలనీలో జన సైనికులు ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమంతానం గ్రామంలో జన సైనికులు ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు.పరవాడ గ్రామంలో చుక్క నాగు, బొద్దపు అయ్యబాబు , జన సైనికుల ఆధ్వర్యంలో వృద్ధులు వికలాంగులకు సేవా కార్యక్రమాలు.రావాడ పంచాయతీ ధర్మారాయుడిపేట గ్రామంలో సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, జన సైనికులు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.ఈ బోనంగి పంచాయతీ జన సైనికుల ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న జంక్షన్ లో మెగా రక్తదాన శిబిరం.పెదముసిడివాడ పంచాయతీ గండివానిపాలెం గ్రామంలో కరణం నర్సింగరావు, జన సైనికుల ఆధ్వర్యంలో పేదలకు గృహ నిర్మాణ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమములో పంచకర్ల రమేష్ బాబు పాల్గొననున్నారని వెల్లడించారు. కావున మండలంలోని జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# 29 వ వార్డ్ లో కొత్త పెన్షన్లు మంజూరు



దండు బజార్ **(విజయభాను న్యూస్)** : స్థానిక 29వ వార్డులో 29 మందికి అర్హులైన వృద్ధులకు వితంతువులకు మనిషికి 2750 రూపాయల చొప్పున అంగవైకల్యం కలవారికి 3000 రూపాయల చొప్పన పెన్షన్లు మంజూరయ్యాయి వీరందరికీ స్థానిక దండు బజార్ సచివాలయంలో కార్పొరేటర్ వురికిటి నారాయణరావు చేతుల మీదుగా కొత్తగా వచ్చిన, పెన్షన్లు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ వురికిటి నారాయణరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు దేశానికి ఆదర్శ ముఖ్యమంత్రిగా ఉన్నారని ముఖ్యమంత్రి తనకు ఓటు వేయకపోయినా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ గాని ఇళ్ల స్థలం గాని మంజూరు చేయాలని ప్రభుత్వం ద్వారా సచివాలయాలకు విజ్ఞప్తి చేశారు అలాగే కులం గాని మతం గాని పార్టీ గాని చూడకుండా అనేక పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి దేశంలోనే ఆదర్శప్రాయమైన ముఖ్యమంత్రిగా ఉన్నారని కొనియాడారు ఈ పథకాలు చూసి కొన్ని రాష్ట్రాలు ఇవే పథకాలను అవలంబిస్తున్నాయని తెలియజేశారు సచివాలయాల ద్వారా ప్రజలకు నేరుగా అన్ని పథకాలు అందజేయాలని ఇందులో ఎటువంటి అవకతవకలు లేకుండా నేరుగా ప్రజలకు మేలు జరిగే విధంగా సచివాలయాలు వాలంటీర్లు సెక్రటరీలు పనిచేస్తున్నారని తెలియజేశారు ఇటువంటి ప్రభుత్వంలో తను భాగస్వామిని అయినందుకు ప్రజలకు ఎంతో కొంత మేలు చేసే ప్రయత్నంలో తాను ఒక సమిధైనందుకు ఆనందం వ్యక్తపరిచారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి తాము జీవితాంతం రుణపడి వుంటామని పెన్షన్ తీసుకున్న లబ్దిదారులు తెలియజేశారు ఇటువంటి ముఖ్యమంత్రి మరో 30 యేళ్ళ పదవిలో వుండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాము అని తెలిపారు అనంతరం కార్పొరేటర్ పెన్షన్ మంజూరైన ప్రతి ఒక్కరికి తన చేతుల మీదుగా పెన్షన్లు అందించారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ సచివాలయ సిబ్బంది సెక్రటరీలు వాలంటీర్లు ఆర్పీలు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# దివిస్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




భీమునిపట్నం: విజయభాను న్యూస్ భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ సత్తమ్మ తల్లి గుడి వద్ద. విశాఖపట్నం ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ వారిచే దివిస్ యాజమాన్యం వారు ఏడు పంచాయతీలకు ఉచితనేత్ర వైద్య శిబిరం ద్వారా 181 మందికి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు ఒక 15 రోజులు లోపు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చిప్పాడ పంచాయితీ సర్పంచ్ వెంపాడ రమావతి మాట్లాడుతూ దివిస్ యాజమాన్యం వారు ప్రజల ఆరోగ్యం దృష్ట ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం ఉచిత నేత వైద్య శిబిరం ఏర్పాటు చేసి డాక్టర్లచే పరీక్షలు చేపించ కళ్లద్దాలు అవసరమైన వారికి చుక్కలు మందు కూడా ఇస్తున్నారు అని చెప్పారు ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు వెంపాడ సూరిబాబు, రఘునాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు శివాజీ ,ఈశ్వరరావు ,రాంబాబుడాక్టర్లు సీతారాం నక్షత్ర ,శ్రావణి ,అరుణ్,కోఆర్డినేటర్ స్వాములు సి ఎస్ ఆర్ ప్రతినిధి కే నరసింహరావు , హరికృష్ణ , నాయుడు , మరియు తదితరులు పాల్గొన్నారు

# నూతన పెన్షన్ లను అందజేసిన భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ స్థానిక అవంతి క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం 1, 2, 3, 4 వార్డులకు సంబంధించి 406 నూతన పెన్షన్ లను భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు ఎమ్మెల్యే అవంతి మాట్లాడుతూ నాలుగు వార్డులకు సంబంధించి 8446 పెన్షన్లు రాగా నూతనంగా 406 నూతన పెన్షన్లను అందజేశామని, దీని ద్వారా లబ్ధిదారులకు నెలకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 2 కోట్ల 43 లక్షల రూపాయలు వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు అందజేసే ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం ఒకటేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు అక్కరమాని రామునాయుడు, 2వ వార్డు ఇంచార్జ్ జిల్లా సరళారాణి కరుణాకర్ రెడ్డి, 1వ వార్డు అధ్యక్షుడు జగ్గుపిల్లి ప్రసాద్, 2వ అధ్యక్షుడు చిల్లా భాస్కర్ రెడ్డి, 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు, నాయకులు జీరు వెంకటరెడ్డి, వాసుపల్లి కొండబాబు, వాసుపల్లి ఎల్లాజీ, కదిరి ఎల్లాజీ, గుండాసు మదునాయుడు, శిల్లా వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి చిక్కాల విజయ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న గ్రేటర్ విశాఖ 51వ వార్డు టిడిపి సీనియర్ నాయకుడు సనపల కీర్తి. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ స్టేట్ సెక్రెటరీ జయరాజ్, పార్లమెంట్ కార్యదర్శి బొడ్డేపల్లి లలిత, నియోజకవర్గ సెక్రటరీ పేడాడ లలిత కుమారి, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మూల అప్పారావు, వార్డు ప్రధాన కార్యదర్శి పేడాడ మధుసూదన్ రావు తదితరులు.**

# ఘనంగా అమ్మవార్ల ఆలయ వార్షికోత్సవం



మధురవాడ (విజయభాను న్యూస్) : కొమ్మాది కూడలి వద్ద ఉన్న బంగారమ్మ శ్రీ ఎర్నమ్మ, శ్రీ దండుమారమ్మ అమ్మవార్ల ఆలయంలో ఆలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం నిత్యార్చనతో ప్రారంభంమై పంచామృత సుగంధ జలాభిషేకం జరిపించి, అనంతరం అలంకరణ చేసి ప్రత్యేక కుంకుమార్చన పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు నిష్ఠల రాంబాబు తదితరులు జరిపించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ మొల్లి లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు పిళ్లా పాపారావు, కోశాధికారి వాండ్రాసి అప్పలరాజు జాయింట్ సెక్రటరీ కుడితి రామారావు, సభ్యులు పిళ్లా సూరిబాబు, పిళ్లా అప్పన్న, యమ్.గణపతిరావు, వాండ్రాసి సన్యాసిరావు, ఇమంది వెంకటరమణ, పోతిన శివ లింగేశ్వరరావు, నమ్మి అప్పలస్వామి, నమ్మి రమణ, మధురవాడ ప్రాంత పెద్దలు పిళ్లా లక్ష్మణ, నమ్మి నర్సింహులు, బొట్ట అప్పలరాజు, నాగోతి సత్యంబాబు, పిళ్లా చంద్రశేఖర్, నాగోతి సూర్య ప్రకాష్, పోతిన పైడిరాజు, జగుపిల్లి అప్పారావు, పిళ్లా లక్ష్మణ పాత్రుడు, పోతిన జగదీష్ , బంక పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# 85వ వార్డులో తెదేపా మహా పాదయాత్ర



గాజువాక( విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 85వ వార్డులో తెదేపా ఆధ్వర్యంలో మహాపాదయాత్రను చేపట్టారు. వార్డు అధ్యక్షులు కర్రీ దసేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ పాదయాత్రలో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏ రోజైతే నారా లోకేష్ యువగలం ప్రారంభించారో ఆ రోజు నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నూతన ఉత్తేజం వచ్చిందని అన్నారు. గాజువాక ప్రజలు నారా లోకేష్ యువగలం పాదయాత్ర కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి జి అప్పారావు, సెక్రటరీ విందుల రాజు, కార్యకర్తలు, మహిళలు అధికశంఖ్యల్లో పాల్గొన్నారు.

# నేడు రాజన్న వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## నాయకులు కార్యకర్తలకు వైసిపి అధ్యక్షులు కోన పిలుపు

పరవాడ:-శనివారం ఉదయం 8:00 గంటలకు దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి వర్యులు స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆద్వర్యంలో పరవాడ మండల కేంద్రం సంత బయలు వద్ద గల రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ , పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మరియు మండల జడ్పిటిసి పైల సన్యాసిరాజు మండల వైస్ ఎంపీపీ లు ఈ కార్యక్రమానికి హాజరవుతారని వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమానికి మండల పార్టీ ముఖ్య నాయకులు మండలంలో గల పార్టీ సర్పంచ్ లు పార్టీ ఎంపీటీసీలు మండల జే సి ఎస్ మరియు సచివాలయ కన్వీనర్లు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు నామినేట్ మరియు పార్టీ పదవులలో వున్న నాయకులు మహిళా నాయకులు పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గృహ సారదులు కార్య కర్తలు అందరూ ఈ యొక్క కార్యక్రమం లో పాల్గొనాలని ఈ సందర్భంగా కొన రామారావు

# విజయభాను సంపాదకీయం

## మన శాస్త్రజ్ఞుల ప్రతిభా పాటవాలకు మురిసిపోయింది

చంద్రయాన్-3 చందమామ మీద సురక్షితంగా దిగటంతో యావత్ ప్రపంచం మన శాస్త్రజ్ఞుల ప్రతిభా పాటవాలకు మురిసిపోయింది. దీనికి కొద్ది రోజుల ముందు రష్యా వాళ్ళ ఉపగ్రహం కూలిపోవడంతో మనం ఆందోళన చెందాం చంద్రయాన్ గురించి. చివరికి కథ సుఖాంతమై అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దేశం గర్వపడింది మన శాస్త్రవేత్తల దీక్ష, దక్షత చూసి. ఇది ఇస్రో విజయం. భారత్ సైన్స్ విజయం. భారతీయులందరి విజయం. ఇది ఇండియన్ సైన్స్ చరిత్రలో సువర్ణాక్షరాలతో రాయవలసిన అద్భుత విజయం. అందులో ఎటువంటి సందేహమూ లేదు. అయితే ఈ విజయం మనకు ఏ పాఠం బోధించుతున్నదో ఆలోచించే సమయం వచ్చింది.

మన దేశానికి సైన్స్ సంస్కృతి, జాతీయ సైన్స్ విధానం, సైన్స్ విద్య, శాస్త్రీయ దృక్పథం అనే అంశాలను పెంపొందించటానికి విధాన రూపకల్పన ఆవశ్యకత వున్నది. దీని మీద విస్తృత చర్చ జరగాలి. రాజకీయం సంతరించుకున్న అంశం కాదు గదా అనుకోకుండా ఆ చర్చకి ప్రధాన స్రవంతి మీడియా సహకరించాలి. ఇస్రో శాస్త్రవేత్తలను ఉద్దేశించి మన ప్రధాన మంత్రి చేసిన ప్రసంగం విన్న చాలామందికి విచారం కలిగింది. శాస్త్రవేత్తలను అభినందించటం అభిలషణీయమే. కానీ ఆ సందర్భంగా ప్రధాని చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అశాస్త్రీయంగా వున్నాయి. మన ఉపగ్రహం దిగిన చోటుని 'శివశక్తి'గా నామకరణం చెయ్యటం హాస్యాస్పదంగా వుంది. ఇది ఇస్రో విజయం, ఈశ్వర విజయం కాదు. సైన్స్ విజయానికి మత విశ్వాసానికి సంబంధం లేదు. చంద్రయాన్ కోసం పనిచేసిన శాస్త్రజ్ఞుల్లో అనేక మత విశ్వాసాలకు చెందిన వారు ఉండొచ్చు. వారు విశ్వాసాలతో నిమిత్తం లేకుండా కేవలం శాస్త్రీయ దృక్పథంతో ఒక ధ్యేయం కోసం అంకితభావంతో పని చేశారు. మరి అటువంటి పనికి ఒక మతపరమైన పేరు పెట్టటాన్ని ఏమనుకోవాలి? ప్రధాని ఆలోచన దేశ ప్రజల మనోభావాలను బాధించింది. ఇదేనా సైన్సు విజయానికి, శాస్త్రవేత్తలకు ఇచ్చే గౌరవం?

సైన్సు పట్ల గౌరవం వేరే విధంగా వుండాలి. రోదసి సైన్సుకి పునాదులు వేసిన హెూమీబాబా, విక్రమ్ సారాభారు లాంటి వారి జీవితాలను చిన్నపిల్లలకు తెలియచేయాలి. వారిలో సైన్స్ పట్ల ఇష్టం పెంచాలి. అంతేగాని ఇస్రోలో ఈశ్వర నామం ఏంటి? ఇంకా నయం. దేశ ప్రజలు చేసిన పూజలు ఫలించి, భగవంతుని ఆశీస్సులతో మన ఉపగ్రహం సురక్షితంగా దిగింది అనలేదు. మన నాయకులు ఏమన్నా ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. మన నాయకుల్లో శాస్త్రీయ దృక్పథం లేదుగనక. మతాన్ని పరిపాలనకు ఎజెండాగా చేసుకున్న నాయకులకు శాస్త్రీయ దృక్పథం ఎక్కడి నుంచి వస్తుంది? ఆగస్టు 23ని రోదసి దినోత్సవంగా ప్రకటించడం కంటి తుడుపు చర్యలా వుంది. ఇకపోతే ఇస్రోకి భారతరత్న అవార్డ్ ఎందుకు ఇవ్వకూడదు? వ్యక్తులకే కాదు సంస్థలకు గూడా ఇవ్వవచ్చు అత్యున్నత బిరుదు. ఏదో ఒక రోజున పాటించటం కాకుండా కనీసం మన స్కూళ్లలో సైంటిఫిక్ టెంపర్ అనే అంశం మీద చిన్నారుల్లో అవగాహన, ఆసక్తి కలిగించటానికి అనువైన చర్యలు తీసుకోవాలి.

చందమామ ఉపరితలానికి మన ఇష్టం వచ్చినట్లు పేర్లు పెట్టటం విడ్డూరం. చందమామ ఏమన్నా భారతీయుల సొంతమా? అక్కడ మనం దిగిన ప్రదేశానికి మన ఇష్టంవచ్చిన పేర్లు పెట్టుకోవచ్చునా? అంతర్జాతీయ చట్టం, అవగాహనా ఒప్పందాలు ఏం నిర్దేశిస్తున్నాయి? సైన్సు సాధించిన విజయంలో నుంచి సైన్స్‌ను పూర్తిగా విస్మరించి మతం రంగు పులమడం అనేది అవిద్య వలన సంక్రమించిన అజ్ఞానం. వీళ్లా మన దేశాన్ని విజయ పథంలో నడిపిస్తామని గుండెలు బాదుకుని అరిచేది? ఇటువంటి పాలకులకు సైన్సువిధానం రూపొందించే బాధ్యతను అప్పచెప్పటం సబబేనా? అందుకే సైన్స్ విధానం మీద చర్చించాల్సిన అవసరముంది. సరే దీన్ని కాసేపు ఇక్కడ వదిలేద్దాం. ఇంకా ముఖ్యమైన విషయాలున్నాయి చర్చించటానికి. మన విద్యా విధానంలో సైన్సు గురించి చిన్నారులకు తొలిసారి తెలిసేది హైస్కూల్ దశలో. ఈ దశలో పిల్లలకు సైన్సు పట్ల ఆలోచన, ఆసక్తి రేకెత్తించటానికి ముఖ్యంగా కావలసినది ప్రయోగశాల. దేశవ్యాప్తంగా ప్రభుత్వ హైస్కూళ్లలో ప్రయోగశాలలు లేవు. ఉన్నాకూడా పేరుకేగానీ అక్కడ ప్రయోగాలు జరగవు. కారణం అందరికీ తెలుసు. ప్రయోగాలకు కావలసిన పరికరాలు వుండవు. పరికరాలు అరకొరగా వున్నచోట రసాయనాలు లాంటి పదార్థాలు కొనటానికి నిధులుండవు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల్లో సైన్సు పట్ల ఆసక్తి ఏవిధంగా మొలకెత్తుతుంది? కేంద్ర ప్రభుత్వం దేశానికి విద్యావిధానం రూపొందిస్తుంది గానీ విద్య కోసం రాష్ట్రాలకు సరైన ఆర్థిక వనరులు సమకూర్చదు. వనరుల విషయానికి వస్తే విద్య ఉమ్మడి జాబితా అంశమవుతుంది. విధానానికి వస్తే ఉమ్మడి జాబితాలోని అంశాల మీద విధానాలను రూపొందించే అధికారం కేంద్రానికి వుంది అనేది ఢిల్లీ పెద్దల వాదన. మరి నేటి విద్యార్థులు రేపటి శాస్త్రజ్ఞులు ఎలా అవుతారు? మన హైస్కూళ్లలో సైన్సు విద్యను ప్రోత్సహించటానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి? చిన్నారుల మనసు సైన్సువైపు మళ్లేలా చేపట్టవలసిన కార్యాచరణ ఏమిటి? ఈ ప్రశ్నలు పాలకుల ముందుంచాలి. ముందుగా నిధుల అవసరం గుర్తించాలి. సైన్సును వ్యాప్తి చేసేవిధంగా ఉపాధ్యాయులను ప్రోత్సహించాలి. నూతన బోధనా పద్ధతి మీద ఉపాధ్యాయులలో అవగాహన కలిగించాలి. ప్రయోగశాలలను మెరుగుపరచాలి. పరికరాలు, రసాయన పదార్థాల కొనుగోలుకు వీలు కల్పించాలి. జిల్లా పరిషత్ హైస్కూళ్లలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి. మంచి పుస్తకాలను పిల్లలకు అందుబాటులో ఉంచాలి. వీటన్నిటికీ నిధులు కావాలి.

# శ్రీహరిపురం ఎఫ్ ఆర్ యు లో మందులు నిల్.....?

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రోగులు
- పట్టించుకోని నిర్వాహకులు
- అటుగా చూడని సమన్వయ కర్త ఆనంద్




ములగాడ( విజయభాను న్యూస్) : విశాఖ పశ్చిమ నియోజకవర్గం జోన్ -5 పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురంలో ఉన్న ఫస్ట్ రిఫరెల్ యూనిట్ లో వైద్య సేవలతో పాటు మందులు అందక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జ్వరాల నివారణతో పాటు పలు రోగాలు నయం కావడానికి అవసరమైన మందులు లేక రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తిరుగు మొఖం పెడుతున్నారు. కనీసం పారాసిటిమల్ గాని, నొప్పి నివారణకు ఆయింట్మెంట్ కానీ, బీపీ, షుగర్ టాబ్లెట్ గాని, ఇంజక్షన్ లు గాని లేక పోవడం తో బయట కొనుకునే పరిస్థితి నెలకొందని రోగులు వాపోతున్నారు. పారిశ్రామిక ప్రాంతం 7వార్డులలో సుమారు లక్ష కు పైగా ఉన్న పేదలకు ఇదొక పెద్దసుపత్రి. ఇక్కడ ఉన్న పరిశ్రమలలో వలస కూలీలు పేదలు అధికంగా నివాసం ఉంటున్నారు. వారికి వైద్యసేవలకు పెద్ద దిక్కు ఈ హాస్పిటల్. సుమారు రోజుకు 200 మంది వైద్య సేవలకోసం వస్తుంటారు. కానీ ఇక్కడ సరైన వైద్య సదుపాయాలు లేక ఇక్కట్లు పడుతున్నట్లు రోగులు స్థానిక కులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు అధికమవుతున్న నేపథ్యంలో రోగులకు మందులు అందక ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. రక్త పరీక్షలు, ఎక్సరే సేవలు అందక రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం స్థానిక కార్పొరేటర్ కూడా పట్టించుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలు క్రితం నుంచి అధికారిక పార్టీ నాయకుడు చెందిన విజయ( బెహరా) వెల్ఫేర్ సొసైటీ హాస్పిటల్ నిర్వహణ భాద్యత చేపట్టింది. కానీ రోగులకు మాత్రం వైద్య సదుపాయలందించడంలో పూర్తిగా విఫలం చెందినదని స్థానిక ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న నిధులు బొక్కేస్తూ నిర్వాహకులు రోగుల పట్ల నిర్లక్షంగా వ్యవహారిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఏ ఎం హెచ్ ఓ కూడా పట్టించు కొక పోవడం పై పలు అనుమానాలు వ్యక్తం మవుతున్నాయి.

ఇదిలా ఉంటే వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్ నిత్యం వార్డ్ పర్యటనకు వస్తున్నా హాస్పిటల్ లో లక్షల విలువైన వైద్య పరికరాలు మాయం పై స్పందించక పోవడం, అలాగే వైద్యాసేవలు అందక రోగులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోక పోవడంపై ప్రతిపక్ష పార్టీ కి చెందిన నాయకులు ఆయన విమర్శల బాణాలు సందిస్తున్నారు. స్థానిక సమస్యలు పై దృష్టి పెట్టక పొతే రాబోయే ఎన్నికలలో ఆనంద్ గెలవడం కష్టమే అని ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రోగుల సమస్యలు పరిష్కరించాలని, అవసరమైన వైద్య సేవలతో పాటు, మందులు ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.



మాజీ ఎమ్మెల్యే మరియు విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త గండి బాబ్జీ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో 27వ వార్ఢ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి, 27వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వార్డ్ నాయకులు, కార్యకర్తలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చే ఏడాదికి విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు స్థాయిలోను తప్పక జన్మదిన వేడుకలు తప్పకుండా జరుగుతుంది అని కార్పొరేటర్ వీరారావు బుజ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రధాన కార్యదర్శి పీ. లక్ష్మీ శివప్రసాద్, పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు పి.వి.రమణారావు, పార్లమెంటరీ రజక సాధికారిక కమిటీ అధ్యక్షుడు పొలుమూరి గురునాధరావు, రామాలయం మాజీ చైర్మన్ పాలికల సింహాచలం, గంగరాజు, కనకారావు, గుర్రాచారి, శంకరరెడ్డి, వెంకన్న, సూరిబాబు, ఆశిష్, తొనంగి వెంకటేశ్వర్లు, నాగభూషణం, యేసు, శంకరరావు, నవీన్,ఎర్రయ్య, సుగుణ, అచ్చియ్యమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### అమ్మ ఒడి కన్న బడి మిన్న

ప్రతి మనిషికి అమ్మే తొలి గురువు. అయితే మనం అమ్మ ఒడిలో కొన్ని విషయాలనే తెలుసుకోగలుగుతాం. అదే విద్య నేర్పించే బడిలో మరిన్ని విషయాలను తెలుసుకుంటాం. నేర్చుకుంటాం. బడిలో నేర్చుకునే విద్య మన భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. కాబట్టి అందరూ బడికి వెళ్ళాలి. అయితే ఇప్పటికీ మన దేశంలో బడికి వెళ్ళని, వెళ్ళలేని పిల్లలు చాలామంది వున్నారు. కేవలం మన పిల్లలే కాదు. బడికి వెళ్లకుండా వుండే పిల్లల తల్లితండ్రులకు నచ్చచెప్పి వారి పిల్లల్ని బడికి పంపించేలా చూడాలి. ప్రభుత్వం చేసిన చట్టాలు, ఇస్తున్న ప్రోత్సాహకాలు గురించి వివరించాలి. అలా చేయడం మన అందరి సామాజిక బాధ్యత. అందరూ ఈ దిశగా తమ వంతు కృషి చేస్తారని ఆశిస్తూ ఓ శతక పద్యాన్ని ఉదహరిస్తున్నాను.

'అమ్మ ఒడిని వదిలి అడుగిడ లోకాన
భవిత దారి కలదు బడిని చేర
అమ్మ ఒడిని మించు అందాల ఒడి బడి
కంటి నలుసుర పులికంటిమాట!'

...రచయిత
వడ్లమాని అన్నపూర్ణ

# బీసీలపై కక్ష సాధింపులో భాగమే అయ్యన్న అరెస్ట్

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండే బీసీలపై వైకాపా కక్ష సాధింపులో భాగమే అయ్యన్న పాత్రుడుని అరెస్ట్ చేయడమని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు వ్యాఖ్యానించారు.

ఢిల్లీ నుండి వచ్చిన టి డి పి నేత మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అరెస్ట్ పై గంటా నూకరాజు స్పందించారు. బీసీలపై వై సి పీ సర్కార్ ఎలాంటి నీతి మాలిన చర్యలకు పాల్పడుతుందో చెప్పడానికి అయ్యన్న అరెస్టే ఒక నిదర్శనమని అన్నారు. టి డి పి యువనేత నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర సమావేశంలో గతంలో అయ్యన్న పాత్రుడు పాల్గొన్నారని అన్నారు. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శించారనే ఏకైక కారణంతో అనేక సెక్షన్ల కింద కేసులు పెట్టి వేదించడం సరైనది కాదని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉండేటప్పుడు పాదయాత్ర సందర్భంగా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఇంతకంటే దారుణమైన భాష మాట్లాడారన్న విషయం గుర్తు చేసుకోవాలని అన్నారు. బిసి నాయకుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడిన మాటలపై అంతగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం వైకాపా బ్యాచ్ మాట్లాడిన మాటలపై ఎందుకు పోలీసులు స్పందించడంలేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులకు ఒక రాజ్యాంగం, అధికార వైకాపా పార్టీ ఒక రాజ్యాంగం ఈ రాష్ట్రంలో అమలవుతుందా..? అని అడిగారు. టి డి పి కు అండగా ఉండే బీసీలను తొక్కెయ్యాలి, దళితులను అణచివేయాలి అనుకుంటే వచ్చే ఎన్నికల్లో ఎలా గుణపాఠం చెప్పాలో సామాజిక వర్గ ప్రజలకు తెలుసని అన్నారు. ప్రజల తిరుగుబాటు మొదలయిందని ఇక ఎన్నికల తేదీలు ఖరారు కావడమే ఆలస్యమని చెప్పారు. అరెస్టులు చేస్తే కుంగి పోవడానికి అల్లాటప్పా పార్టీ నాయకులం కాదని, ప్రజల పక్షాన నిలిచిన టి డి పి వీరాభిమానులమని గంటా నూకరాజు అన్నారు.

## 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'కు జనసేన మద్దతు: నాదెండ్ల మనోహర్

మంగళగిరి: ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానానికి తమ పార్టీ మద్దతిస్తోందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడతూ.. ఈ అంశంపై భాజపా పెద్దలు పవన్ కల్యాణ్‌తో ఇప్పటికే చర్చించారన్నారు. దీనిపై మరింత లోతైన చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. ఈ విధానంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని చెప్పిన మనోహర్.. ఎన్నికల సమయంలో తమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

ఈనెల 2న పవన్ పుట్టిన రోజును పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఐదు సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం, భవన నిర్మాణ కార్మికులతో కలసి సహపంక్తి భోజనం, రెల్లి కాలనీ వాసుల మధ్య పుట్టిన రోజు వేడుకలు, ఎస్సీ బాలుర వసతి గృహాలలో పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ, ప్రభుత్వ సహాయం అందని విభిన్న ప్రతిభా వంతులను దత్తత తీసుకొని వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతున్నామన్నారు.

# 74 వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక : జీవీఎంసీ 74 వ వార్డు అభివృద్ధిలో భాగంగా సుమారు 71లక్షలతో వార్డు పరిధి నెహ్రూ నగర్, దయాల్ నగర్ లోవ, దల్లి వానిపాలెం ప్రాంతాలలో 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డులలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడం జరుగుతోందని తెలిపారు. వంశీరెడ్డి మాట్లాడుతూ వార్డులో అభివృద్దే ద్యేయంగా గడిచిన రెండున్నర ఏళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు ఏ ఈ, డి ఈ, బొడ్డు గోవింద్, లోకేష్, ప్రసాద్, కేబుల్ శ్రీను, పాపారావు, పీకే నాయుడు, గోరుసు రామలక్ష్మి, సత్యం, సత్యనారాయణ, మద్ది అప్పారావు, సింహాచలం, కర్రి రాంనాయుడు, దల్లి పైడికొండ, గొందేశి అప్పలరెడ్డి, కోరాడ కన్నారావు, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, వాలెంట్రిర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

# 61వ వార్డులో సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహణ



ములగాడ( విజయభాను న్యూస్): జీవీఎంసీ 61వ వార్డు హరిజనవీధిలో మల్కాపురం ఏరియా మలేరియా విభాగం ఆధ్వర్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహణ సదస్సు జరిగింది. ఈ సదస్సులో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, జోన్ - 5 కమీషనర్ ఆర్జీవీ క్రిష్ణ, జోన్ ప్రజారోగ్య శాఖ సహాయ వైద్యాదికారి ఎ సునీల్ కుమార్, బయాల్జిస్ట్ దాడి సాంబమూర్తిలు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ

వర్షాభావం అధికంగా ఉండడం వలన డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రతీ శుక్రవారం అవసరానికి సరిపడా నీటిని ఉంచి మిగతా నీటి నిల్వలను తొలగించి ఆయా నీటి పాత్రలను ఆరబెట్టి మరలా ఆ పాత్రలలో తాజా నీటిని నింపుకోవాలన్నారు. ఎవరికైనా జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది తమకు కేటాయించిన క్లస్టర్లలో శతశాతం డ్రైడే-ఫ్రైడే చేపట్టాలని ఈ క్రమంలో లార్వాను గుర్తించినట్లయితే వెంటనే ఆయా నీటి కంటైనర్లను ఎలిమినేషన్ చేయాలని తెలిపారు. అందరూ కో - ఆర్డినేషన్ తో ప్రజలతో మమేకమై డ్రైడే-ఫ్రైడే నిర్వహిస్తే ఎటువంటి సీజనల్ వ్యాధులు దరి చేరవన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం ఏరియా మలేరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్, జిల్లా మలేరియా విభాగం హెల్త్ సూపర్ వైజర్ సూర్యనారాయణ తదితరులతో పాటు శానిటరీ ఇనిస్పెక్టర్లు, సచివాలయాల హెల్త్ సెక్రటరీలు, ఇతర సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు, వాలెంటీర్లు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారధులు, స్థానిక వైకాపా నాయకులు సిహెచ్ నూకరాజు, బోస అప్పల్ రెడ్డి ,యూత్ ప్రెసిడెంట్ విజయ్ ,శంకర్ , కార్యకర్తలు, అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ గెలుపే ప్రజల భవిష్యత్తు

**వైసీపీ పార్టీకి బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.**

**బాబు ష్యూరిటి - భవిష్యత్ గ్యారంటీ, ప్రజావేదికలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్**



అనంతగిరి, విజయభాను న్యూస్ : అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం వాలసి పంచాయతీ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారంటీ ప్రారంభ కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిధిగా పాల్గొనగా గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు అనంతరం 196వ బూత్ లో ఇంటింటికి వెళ్ళి భవిష్యత్ గ్యారంటీ కరపత్రల తో స్వయానా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని భవిష్యత్ గ్యారంటీ మేనిపెస్టోను వివరించడం జరిగింది అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రజావేదికలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే ప్రజలకు భవిష్యత్ ఉంటుందని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచి ప్రజలకు అమలు చేయడంలో విఫలం అయిందని రాబోయే రోజులో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన మరుక్షణమే మహిళలకు, రైతులకు ఇచ్చిన మేనిపెస్టోలో హామీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలు వైసీపీ ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని గత తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు పెద్ద పీటా వేసిందని రాష్టంలో మహిళల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు ఎన్నో కార్యక్రమాలు చేశామని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని రాబోయే 2024వ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తుందని దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్లు ఉచితంగా అందిస్థామని మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందని తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్న వారికి 15000 రూపాయలు అందిస్తానిఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకి 1500 రూపాయలు అందిస్తామని భవిష్యత్తులో మహిళల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు టీడీపీ చేస్తుందని టీడీపీకి మహిళలందరు అండగా ఉండాలని తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలనీ మహాశక్తి కార్యక్రమంలో మాజీ కిడారి శ్రావణ్ కుమార్ మహిళలకు పిలుపునిచ్చారు కార్యక్రమంలో మాజీ sc st కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ అప్పారావు ఆనంద్ మొస్య జోగులు బిడ్డ లక్ష్మణరావు దయానిధి సుందరరావు నగేష్ లచ్చన్న కామేష్ వెంకట్రావు పండన్న కిలో కృష్ణ సన్నిబాబు తిరుపతిరావు దేముడు వీరన్న దొర హరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు చంద్రబాబు రాక

## -5 పార్లమెంటు పరిధిలో 36 అసెంబ్లీ నియోజకవర్గాలతో సమీక్ష - టీడీపీ నేతలు ప్రత్తిపాటి, బండారు



కాకినాడ, : భవిష్యత్తు గ్యారంటీ హామీ పత్రం పథక సమీక్షలో భాగంగా శనివారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు కాకినాడకు రానున్నారు. కాకినాడలో ఐదు పార్లమెంట్ పరిధిలోని 36 అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ మండల, నగర అధ్యక్షులు, ఇన్చార్జిలతో కలిపి సుమారు నియోజకవర్గానికి 70 నుండి 100మంది కార్యకర్తలతో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమీక్ష కాకినాడ ఏడిబి రోడ్లోని ఆంధ్ర యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మీసాల రాజు స్థలంలో శనివారం ఉదయం నుంచి నిర్వహించనున్నారు.

ఈ సమీక్షకు సంబంధించి వివరాలను టిడిపి నేతలు రాష్ట్ర నేతలు పత్తిపాటి పుల్లారావు, బండారు సత్యనారాయణ మూర్తిలు ఆ స్థలంలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోన్ 2లో ఈ సమావేశం చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. సుమారు 45 రోజులు ప్రతి ఇంటికి తమ కార్యకర్తలు క్లస్టర్ యూనిట్ పేరుతో తిరిగి ఆ ఇంటిలో ఏ ఏ పథకాలకి ఎవరు అర్హులు అంటూ నమోదు చేస్తారన్నారు. తదనుగుణంగా తాము అధికారం వచ్చిన తరువాత ఆయా ఇంటిలో అవసరమైన పథకాలను నేరుగా అందిస్తామని చెప్పారు. పార్టీ నూతనంగా ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందని 45 రోజులపాటు కార్యకర్తలు ఈ పనిలో నిమగ్నం అవుతారని చెప్పారు. 40 ఇళ్లకు ఇద్దరు తమ పార్టీలకు చెందిన వ్యక్తులను నియమించి వారి అవసరమైన పథకాలను నమోదు చేస్తామన్నారు. 40 ఇళ్లకు సుమారుగా ఒక ఒక కస్టర్ యూనిట్ నాయకుని నియమించి ఆ కుటుంబానికి ఏడాదికి సుమారుగా ఒక లక్ష 25 వేల రూపాయలు వివిధ పథకాల రూపంలో అందే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తానని అలాగే దానికి ప్రత్యేకమైన ఒక బడ్జెట్ కూడా కేటాయిస్తామన్నారు. తమ పార్టీ నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడును అరెస్ట్ చేయడం పట్ల పత్తిపాటి, బండారులు పోలీసు తీరును ఖండించారు. త్వరలోనే జగన్ ఇంటికి వెళ్లిపోవడం ఖాయమని వారు చెప్పారు వైసీపీకి చెందిన కొడాలి నాని అంబటి రాంబాబు, వల్లభనేని వంశీ, జోగి రమేష్లు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారిని అదుపు చేయలేని నిస్సహాయస్థితిలో జగన్ ఉన్నారన్నాడు. జగన్ త్వరలో జైలుకెళ్లి చెప్పకూడదని ఖాయమని వారు జోస్యం చెప్పారు. రానున్న విజయదశమికి పూర్తి స్థాయి మేనిఫెస్టో రూపొందిస్తామని ప్రస్తుతం సూపర్ సిక్స్ పథకాలకు ఎవరెవరు అర్హులో తమ కార్యకర్తలు ఇళ్లకు వెళ్లి వారి అర్హతలను ఈ 45 రోజులపాటు నమోదు చేస్తారన్నారు. ఎక్కువ సీట్లు సాధించి అధికారంలోకి వచ్చిన వైకాపా అంతే వేగంగా ప్రజా విశ్వాసం కోల్పోయిన అతి ముఖ్యమైన పార్టీ అని వారు చెప్పారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పిన లెక్కలకు ఇస్తున్న పథకాలతో నిధులకు సంబంధం లేకుండా మాట్లాడుతున్నాడని అతనికి ఆ శాఖ మీద అవగాహన లేకపోవడం పైగా ఢిల్లీలో అప్పుల కోసం మకాం వేసి కూర్చున్నాడన్నారు. అలాగే ఈ సమీక్షలో ఆయా నియోజకవర్గాల పనితీరు పొత్తుల గురించి ఉంటుందన్నారు. తమ టీడీపీ పథకాలే నాడు దివంగత వైయస్, నేడు వారి కుమారుడు జగన్ కాపీ కొడుతున్నారని బండారు, ప్రత్తిపాటిలు ఎద్దేవా చేశారు. త్వరలోనే వారికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బండారు, ప్రత్తిపాటిలు వివరించారు. ఈ సమీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు వివిధ విభాగాలుగా కమిటీలను కూడా నియమించినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, నాయకులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, గదుల వీరబాబు, మల్లిపూడి వీరు, పెంకే శ్రీనివాస బాబా,నృసింహదేవర విశ్వనాథం, కోర్పు సాయితేజ, సుంకర పావని, పేరాబత్తుల రాజశేఖర్, రామదేవు సీతయ్య దొర, రాజా సూరిబాబు రాజు, చెల్లి వివేకానంద, వత్సవాయి సూర్యనారాయణ రాజు, కొల్లాబత్తుల అప్పారావు, కొండా వినాయక్, పలివెల రవికుమార్, గొల్లకోటి బాబ్జి, పేరాబత్తుల లోవ బాబు, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## వై ఎస్ ఆర్ భీమా అందజేత

భీమునిపట్నం : విజయభాను న్యూస్ జీ వి ఎం.సి భీమిలీ జోన్ 4 వ వార్డ్ కాపులుప్పాడ సచివాలయం పాతపరదేశిపాలెంలో అనారోగ్యం తో చనిపోయిన పెద్దాడ అప్పారావు బార్య కుమారికి వై ఎస్ ఆర్ భీమా లో బాగంగా కార్పొరేటర్ కొండబాబు చేతులు మీదుగా పదివేలు అందజేశారు మొత్తం 1లక్ష రూ.లలో మిగతా 90, 000రూ.లు బార్య బ్యాంక్ అకౌంట్ లో వేయటం జరుగుతుందని అన్నారు ఇందులో సచివాలయం సిబ్బంది, కన్వీనర్ సాడి రమణ, పిల్లి గురుమూర్తి, బోర గోపాల్ రెడ్డి , బోర సొంబబు, బోర రాశయ్య, పిన్నింట్ల రాంబాబు లు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన ధర్నా

**అనంతగిరి మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై వ్యతిరేకిస్తూ కిల్లో మోస్య సర్పంచ్ అధ్యక్షతన సచివాలయ కేంద్రాల్లో నిరసన ధర్నా టోకురు, పైనంపాడు మరియు మిగిలిన కేంద్రాల్లో జరిగింది**




అనంతగిరి, విజయభాను న్యూస్ : ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టి రాష్ట్ర కేంద్రం దడల సుబ్బారావు అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు దడల సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జి.ఓ నెం.3 రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగుల సమస్యను పరిస్కారించాలని హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలన్ని పివిటిజి గిరిజనులకు రేషన్ కార్డులు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని,అట్టవీ హక్కుల పత్రాలు ఇవ్వాలని,విద్యుత్ చార్జీలు,అధిక ధరలు అరికట్టాలని,విభజన చట్టం హామీలు అమలు చేయాలని గిరిజన హక్కులపై చట్టాలపైన ఎప్పుడు దాడులు చేస్తున్నే ఉన్నాయి.కేంద్రంలో నరేంద్ర మోడీ ఏటా 2 కోట్లా నిరుద్యోగ యువతకు ఉపాది ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు గిరిజనులకు అట్టవి హక్కుల చట్టం ప్రకారం ఒక లబ్ధిదారుడికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని చట్టం చెబుతుంటే ఒక్క ఎకర, కొంతమందికి సెంట్లలోనే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు.గిరిజనులు,అడవులను కాపాడితే,పెత్తం దారులు,స్మగ్లర్లు,అడవులను ద్వంచం చేస్తున్నారు అన్ని అన్నారు అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ జి.ఓ నెం 3 రిజర్వేషన్ ను రద్దు చేసి మూడేళ్లు అయ్యింది పునరుద్దరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోలేదు సుప్రీమ్ కోర్టులో దాఖలైన రివ్యూ పిటిషన్ లపై విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి లేఖ రాయలేదు అల్లూరి ఏజెన్సీ లో గురుకులం,ఏకలావ్య,వైద్య మరియు విద్యాశాఖలలో కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ సుమారు 3 వేలా పోస్టులను గిరిజనేతరులతో భర్తి చేశారు ఆదివాసీ గిరిజనులు 3 వేల పోస్టులు కోల్పోయారు సి.అర్.టి లను నేటికి పర్మినెంట్ చేయకుండా సమాన పనికి సమాన వేతనం లేకుండ చాకిరి చేయిస్తున్నారు భాష వాలీంటిర్లను ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది రోజు అధిక ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డివిరుస్తున్నారు. అనంతగిరిలో 4 వ తేదీన జరిగే సభకు ప్రజలందరు పాల్గొన్ని జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో.మోస్య, సివేరి. కొండలరావు, నందల.రామరాజు,నరాజీ సురేష్ యువతి,యువకులు,ప్రజలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి పెద్ద పీట వేసింది తెదేపా : మాజీ మంత్రి కోండ్రు



రాజాం : రేగిడి మండలం ఉనుకూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ను మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ శుక్రవారం నాడు నిర్వహించారు.వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టేందుకు సెప్టెంబరు 1 నుండి 45 రోజులపాటు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పేరుతో సరికొత్త కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు తలపెట్టిన ఈ కార్యక్రమానికి ప్రజా చైతన్యం తీసుకురావడంతో పాటు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందజేసే పథకాలపై స్పష్టతను ఇస్తూ వారికి భరోసా ఇచ్చే విధంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను కోండ్రు మురళీమోహన్ అందజేసి వారికి భరోసాను కల్పించారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పుట్టిందే తెలుగుదేశంతో అనే విషయాన్ని గుర్తు చేశారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని అన్నారు.

పేదలను ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు తేదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడు లో ప్రకటించిన మ్యానిఫెస్టో చేయూత నిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి ఏడాదికి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు తెదేపా నేత అమలుచేస్తారన్నారు.తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం నిరంతరం శ్రమించాలని దిశా నిర్దేశం చేశారు.తెదేపా అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజానీకం కోరుకుంటోందన్నారు.సమర్ధవంతమైన పాలన సంక్షేమం అభివృద్ధి చేసిన ఘనత తెదేపాను దన్నారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి సైకోపాలనతో ప్రజలు విసుగెత్తి పోయారన్నారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి.సంక్షేమం రెండింటినీ ధ్వంసం చేస్తున్నారన్నారు.విద్యుత్తు ఛార్జీలు. ఇంటి పన్నులు పెంచి చెత్త ఛార్జీలు వేసి సామాన్యుల బతుకులను దుర్భరం చేశారన్నారు.అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలను అనేక రకాలుగా మోసం చేస్తూ వారిపై పెనుభారంమోపుతున్నారు. ఇసుక. మైనింగ్.లిక్కర్.రేషన్ బియ్యం మాఫియా అవినీతి. అక్రమాలు.ఇసుక మాఫియా.ఇలా ఎన్నో అరాచకాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని నాశనం చేస్తూ తీవ్ర సంక్షోభంలోకి వైసీపీ ప్రభుత్వం నెట్టిందన్నారు. గ్రామాభివృద్ధికోసం రాష్ట్రానికి కేటాయించిన కేంద్రం నిధులను వైసీపీ ప్రభుత్వం దారిని మల్లించడం తో పాటు గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటి పడ్డాయన్నారు.

సీఎం తన అనాలోచిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తున్నారన్నారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం మరియు మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారుచేశారని దుయ్యబట్టారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.వైసీపీ పాలనలో రాష్ట్రం గాడితప్పిందన్నారు.రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక.స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం అందక రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందన్నారు.

ఉపాధి.ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు.చంద్రబాబు నాయుడు ప్రతినెల 6 లక్షల మంది నిరుద్యోగ యువతకు రెండువేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారని.ఎస్సీ.ఎస్టీ.బీసీ. మైనార్టీ.కాపు కార్పోరేషన్ల యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారని ఘాటుగా విమర్శించారు

.ఈ కార్యక్రమంలో రేగిడి మండల పార్టీ అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్.మాజీ డిసిసిబి వైస్ ఛైర్మన్ దూబధర్మరావు.విజయనగరం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు

గురువాన నారాయణరావు.గేదెల బాలమురళీధర్ క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇన్చార్జిలు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తప్పుడు రిజిస్ట్రేషన్ లపై చర్యలు తీసుకుంటా



యానాం. విజయ్ భాను. : యాదవులకు చెందిన 32 ఎకరాలు భూములు వ్యవహారంలో జరిగిన తప్పుడు రిజిస్ట్రేషన్ లపై దర్యాప్తుకు ఆదేశించినట్లు పరిపాలన అధికారి మునిస్వామి తెలిపారు శుక్రవారం ఉదయం పరిపాలనదికారి కార్యాలయంలో ఆయనను కలిసిన బాధితులు నాయకులకు ఆయన హామీ ఇచ్చారు దర్యాల తిప్ప రీజెన్సీ ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో యాదవుల చెందిన 32 ఎకరాలు భూములను తప్పుడు బిల్లు సృష్టించి దొంగ రిజిస్ట్రేషన్ చేయించిన ఘటనపై పెద్దాపురం చెందిన 15 మంది బాధితులు ఇటీవల యానం పరిపాలన అధికారి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే బాధితులకు న్యాయం చేయాలంటూ యానం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాడి సత్తిబాబు తెలుగు జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు పెద్దింటి వెంకటేశ్వరరావు మల్లాడి బీర స్వామి పిసింగి శ్రీను పలువు నాయకులు పరిపాలన అధికారి కలసి మాట్లాడారు బాధితులకు న్యాయం చేయాలని అలా జరగకపోతే పరిపాలన అధికారి కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని ఆయనకు వివరించారు ఈ వ్యవహారంపై రిజిస్ట్రేషన్ అధికారులు ఇచ్చిన రిపోర్ట్ మేరకు పోలీసులకు సిఫార్సు చేస్తానన్నారు పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి దీనికి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టేలా చేస్తానన్నారు ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో పెద్దాపురం కు చెందిన యాదవులు పలువు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రక్ష 84 జయంతి వేడుకలు

## నిర్వహించిన మల్లాడిసత్తిబాబు



యానాం. విజయ్ భాను : యానం కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గం దివంగత శ్రీ, శే, మాజీ ఎమ్మెల్యే రక్ష హరికృష్ణ 84వ పుట్టినరోజు సందర్భంగా ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫెర్రీ రోడ్ లో గల కాంగ్రెస్ నాయకులు మల్లాడి సత్తిబాబు ఆధ్వర్యంలో ఆయన పార్టీ కార్యాలయం నందు భారీ కేకును ఏర్పాటు చేసి రక్ష అభిమానులు మధ్య సంబరాలు జరుపుకుంటూ హరికృష్ణ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.


అనంతరం మల్లాడి సత్తిబాబు నేతృత్వంలో బైక్ ర్యాలీని నిర్వహించి, మెట్టకూరు ఫిషర్ మాన్ పేట గ్రామంలో రక్ష హరికృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బీచ్ రోడ్ లో గల ఆయన నిలువెత్తు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రక్ష శ్రీనివాస్, తెలుగుజనతా పార్టీ , పెద్దింశెట్టి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్థాన్ని దినేష్, పిసింగి శీను, మల్లాడి బీర సామి, దున్న చక్రవర్తి, లంకె అంజయ్య, మాగాపు సుబ్బారావు, గోపి సురేష్, లంక బంగారం శీను, నాగూరు, గణేష్, అదేవిధంగా వివిధ గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలకు చెందిన నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ కి అంతరాయం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ 33 కె వి ఆనందపురం - కళింగ లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట ఇతర మరమ్మత్తుల నిమిత్తము కొరకు మండలంలోని జె.వి. అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు ప్రాంతాలలో శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 4 వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్టు భీమిలీ ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ఏ ఇ యు. శంకరయ్యా తెలిపారు.

# బరువు తగ్గించే రాగి అంబలితో ఎన్నో లాభాలు..!

**ధాన్యపు గింజలైన రాగుల్లో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. అవి మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే రాగులతో తయారు చేసే అంబలిని తాగడం వల్ల మనకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రధానంగా బరువు తగ్గుతారు. ఇంకా చాలా లాభాలే ఉన్నాయి. ఈ క్రమంలో రాగి అంబలిని ఎలా తయారు చేయాలో, దాంతో మనకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.**



రాగులను కొంత పరిమాణంలో తీసుకుని వాటిని కొన్ని గంటల పాటు నీటిలో నానబెట్టాలి. అనంతరం వాటిని శుభ్రమైన వస్త్రంలో కట్టి మళ్లీ కొన్ని గంటల పాటు ఉంచితే అవి మొలకెత్తుతాయి. కొన్ని సార్లు రాగులు మొలకెత్తడం ఆలస్యం కూడా అవచ్చు. అయినా కొంత సేపు నిరీక్షించి మొలకెత్తిన రాగులను సేకరించాలి. వాటిని బాగా ఎండబెట్టి దంచి పొడి చేయాలి. ఆ పొడిని కొంత నీటిలో వేసి బాగా ఉడికించాలి. దీంతో జావ తయారవుతుంది. ఇందులో అవసరం అయితే జీడిపప్పు, పల్లీలు, కిస్మిస్, తేనె వంటివి కలుపుకోవచ్చు. లేదంటే ఉప్పు, కారం కూడా కలపవచ్చు. అలా కలుపగా వచ్చేదే రాగి అంబలి. దీన్ని నిత్యం తాగితే మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది.

1. రాగి అంబలి శరీరానికి మంచి బలాన్ని ఇస్తుంది. రోజంతా శరీరానికి కావల్సిన శక్తి, పోషకాలు రాగి అంబలి ద్వారా అందుతాయి. దీంతో ఎక్కువ సేపు పనిచేయవచ్చు. రోజంతా ఉత్సాహంగా ఉంటుంది.

2. ఎదిగే పిల్లలకు దీనిని ఇవ్వడం వల్ల శక్తివంతంగా తయారవుతారు. చదువుల్లో బాగా ప్రతిభను కనబరుస్తారు. మెదడు చురుగ్గా ఉంటుంది.

3. రాగి అంబలికి చలువ చేసే గుణం ఉంది. దీంతో శరీరంలో ఉండే అధిక వేడిని తగ్గించుకోవచ్చు.

4. ఒక గ్లాస్ రాగి అంబలి తాగినా చాలా సేపు ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం ఎక్కువగా తినాలనిపించదు. ఇది బరువు తగ్గాలనుకునే వారికి మేలు చేస్తుంది. స్థూలకాయం ఉన్న వారు రాగి అంబలి తాగితే వేగంగా బరువు తగ్గవచ్చు.

5. ప్రతి రోజూ ఉదయం చేసే సాధారణ అల్పాహారానికి బదులుగా రాగి అంబలి తాగితే దాంతో మనం రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. శారీరక ద ృఢత్వం చేకూరుతుంది.

6. బీపీ, షుగర్ నియంత్రణలోకి వస్తాయి. రక్తస్రావం జరుగుతున్న వారికి రాగి అంబలి తాగిస్తే స్రావం ఆగిపోతుంది.

7. రాగి అంబలిని నిత్యం తాగుతుంటే పురుషుల్లో వీర్యం వ ృద్ధి చెందుతుంది.




# అనారోగ్య సమస్యలను మటుమాయం చేసే నువ్వుల నూనె...

**ఇప్పుడంటే అన్నీ రిఫైన్డ్ నూనెలు వచ్చాయి కానీ ఒకప్పుడు మన వాళ్లు గానుగల్లో ఆడించిన నూనెలనే ఎక్కువగా వాడేవారు. అలాంటి నూనెల్లో నువ్వుల నూనె కూడా ఒకటి. తెల్లనివి, నల్లనివి అని రెండు రకాలుగా ఈ నువ్వులు ఉంటాయి. వీటి నుంచి తీసే నూనెలో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. మన శరీరానికి అవసరమైన విటమిన్ ఇ, కాల్షియం, జింక్, ఐరన్, థయామిన్, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో మనకు పుష్కలంగా లభిస్తాయి. ఈ క్రమంలో నువ్వుల నూనెను నిత్యం మన ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.**



1. నువ్వుల నూనెలో విటమిన్ ఇ, బిలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని సంరక్షించడమే కాదు, అన్ని రకాల చర్మ సమస్యలను దూరం చేస్తాయి. నువ్వుల నూనెను తరచూ వాడడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది. చర్మం మ ృదువుగా మారుతుంది.

2. నిత్యం స్నానం చేసే ముందు చిన్న పిల్లలకు నువ్వుల నూనెతో మర్దనా చేస్తే వారి శరీరం బాగా ఎదుగుతుంది. మెదడు పదునుగా మారుతుంది. చిన్నారుల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. ఈ నూనెలో ఉండే పోషకాలన్నీ పిల్లలకు లభిస్తాయి. అయితే పెద్దలు కూడా స్నానానికి ముందు నువ్వుల నూనెతో మర్దనా చేసుకోవచ్చు.

3. నువ్వుల నూనెలో ఒమెగా-3,6 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ నిల్వలను తగ్గిస్తాయి.

4. కాపర్, ఇతర పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో ఉంటాయి. దీంతో ఇవి కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి.

కొద్దిగా నువ్వుల నూనెను తీసుకుని కొంచెం వేడి చేసి మోకాళ్లపై రాసుకుంటే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి.

5. పైన చెప్పిన విధంగా నువ్వుల నూనెను శరీరంపై కొవ్వు ఉన్న ప్రాంతాల్లో రాస్తే అధికంగా ఉన్న కొవ్వు కరిగిపోతుంది.

6. నువ్వుల నూనెలో ఉండే పోషకాలు ఎముకలకు ద ృఢత్వాన్ని ఇస్తాయి. రక్తనాళాలను శుభ్రం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి.

7. మధుమేహ వ్యాధి గ్రస్తులు నిత్యం 2 టేబుల్ స్పూన్ల మోతాదులో నువ్వుల నూనెను ఏవిధంగానైనా తీసుకుంటే వారి శరీరంలోని రక్తంలో ఉండే చక్కెర స్థాయిలు తగ్గుముఖం పడతాయి. దీని వల్ల షుగర్ నియంత్రణలో ఉంటుంది.

8. నువ్వుల నూనెతో తలకు మర్దనా చేస్తే జుట్టు బాగా పెరుగుతుంది. వెంట్రుకలు రాలడం తగ్గుతుంది. చుండ్రు సమస్య పోతుంది.


# చిన్నారుల్లో డిప్రెషన్



ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

# ఆహారంతో ఆరోగ్యం



ఆహారంలో ప్రొటీన్లు తక్కువగా ఉంటే ఆకలి ఎక్కువగా అవుతుంది. 20 శాతం ప్రొటీన్లు ఉన్న భోజనం చేసే వారితో పోలిస్తే 15 శాతం ప్రొటీన్లు ఉన్న భోజనం తీసుకునే వారు ఒక రోజులో 260 క్యాలరీలు ఎక్కువగా తీసుకుంటారు. 70 శాతం అదనపు క్యాలరీలు మనం రోజూ తినే చిరు తిండ్లతోనే సమకూరుతుంది. సంవత్సరం గడిచే సరికి సుమారు ఐదు నుంచి ఎనిమిది కిలోల బరువు కూడా పెరుగుతాము. దీన్ని నివారించాలంటే మాంసం, చేపలు, కోడిగుడ్ల వంటి ఆహారాన్ని సాధారణంగా తీసుకునే దాని కన్నా ఎక్కువగా తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్ల నిష్పత్తి తగ్గితే ఆకలి పెరుగుతుంది. తద్వారా ఇంకా తింటాం. దీంతో శరీరంలో కెలరీలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆహారాన్ని స్వీకరించడంలో సమతుల్యత, వైవిధ్యం, మితంగా వ్యవహరించడం అనేవి ఆరోగ్యకరమైన అలవాటు. అలా అని ఒకేసారి తినేదాని కంటే అధికంగా పట్టించినా ఇబ్బందే. ఒక్కసారే ఎక్కువ మొత్తంలో తినేకంటే రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడమే ఆరోగ్యకరమని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ క్యాలరీలు పొందకుండా, ఒకే దానిని అతిగా స్వీకరించకుండా అనేక రకాలు ఆహార పదార్థాలను కొంచెంగా తీసుకోవడం మంచిది. పోషక పదార్థాలు అధికంగా ఉండే వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోండి. ఈ లెక్కన మంచి ఆరోగ్యం కోసం వైవిధ్యమైన 30 నుంచి 35 రకాల పోషక పదార్థాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఏ ఒక్క ఆహారం కూడా అన్నింటినీ అందించదు. మీ దినసరి ఆహార ఎంపికలో పప్పు ధాన్యాలతో చేసిన పదార్థాలు, పండ్లు, కూరగాయలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు ఉండేలా చూసుకోవాలి.

దీని కోసం టైం టేబుల్‌ను తయారు చేసుకుని దాన్ని పాటించాలి. రోజు ఎన్ని కెలరీలను ఖర్చు చేయగలమో అంత మోతాదులోనే ఆహారం తీసుకోవాలి. ధాన్యాలు, పండ్లు, పప్పులు, కూరగాయలను అధికంగా తీసుకోండి. పచ్చి కూరగాయలు తీసుకుంటే పోషకాలు నేరుగా అందుతాయి. అన్నంలో, చపాతీల్లో కూర ఎక్కువ తినాలి. రోజు ఎంత తినాలి? అనే విషయంలో మన చేసే పని, ఎత్తు, ప్రస్తుత బరువు, వయస్సు, స్త్రీ, పురుషుడు ఇలా పలు లక్షణాలను అంచనా వేయాల్సి ఉంటుంది.

అధిక బరువు శరీరానికి చేటు చేస్తుంది. ఎత్తుకు సరిపోయేలా బరువు వుంటే చాలు. ఈ విషయంలో వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోండి. మితాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ఆహారాన్ని తీసుకోవడంలోనూ సమయపాలన తప్పనిసరి.

# మహిమాన్వితం.. శివగంగ ఆలయం



పద్మాకారంలో ఆలయం. కింద గం గమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాదుతేమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివ ృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆల యం దినదినాభివ ృద్ధి చెందుతూ..భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. ఈకోవెల 6తేదీ నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. - మహేశ్వరం

కాకతీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడేస్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తేశ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమ ృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్టకామేశ్వరుడు, శ్రీముకేశ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణికరి?కేశ్వరుడు, శ్రీమహానందీశ్వరుడు, శ్రీఅమరావతీశ్వరుడు, శ్రీకాశీపతీశ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మించడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.

**చరిత్రకు నిలువుటద్దం గడికోట**

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చ్‌లతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అదుతేంగా నిర్మించారు.

**మహత్యం..త్రివ ృక్షం...:**

ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివ ృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవ ృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.

**శివగంగకు దారి ఇలా..:**

ఆలయం హైదరాబాద్ నుంచి 25 కిలో మీటర్లు దూరంలో ఉంటుంది. ఫలక్‌నుమా, మిధాని, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్ డిపోల నుంచి బస్సు సౌకర్యం ఉంది. జూబ్లీబస్ స్టేషన్ నుంచి మహేశ్వరానికి 253/ 90కె, చార్మినార్ నుంచి 253 ఎం, 253 కె, 253 టి, 253 హెచ్, సికింద్రాబాద్ నుంచి 8ఎ/ 253ఎం. జూబ్లీహిల్స్ నుంచి 253 ఎం, బస్సులు ఎక్కాలి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే వారు ఔటర్‌రింగ్ రోడ్డు మీది నుంచి తుక్కుగూడ వరకు వచ్చి శ్రీశైలం రహదారి మీదుగా మహేశ్వరం గేట్ కమాన్ నుంచి ఆలయానికి చేరుకోవచ్చు.

**ఆలయ చరిత్ర...**

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విషు? భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది. 1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.



# పర్యావరణహిత వినాయక ఉత్సవాలకు ప్రణాళికలు

## - జివిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** పర్యావరణహిత వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని నగర ప్రజలకు జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నివాస సంక్షేమ సంఘం సభ్యులు, ఎన్జీవోస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలు ఉత్సవాల కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే వినాయక ప్రతిమలు వాడకుండా చూడాలని ముఖ్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్, సింథటిక్ రసాయనాలు వాడిన విగ్రహాలను ఉపయోగించడం వలన కలిగే హానికరమైన ప్రభావాలు ప్రజలపై పడుతుందన్నారు. పండుగలో ముఖ్యమైన ప్రథమ పండుగ వినాయక చవితని, దీనిని భారతదేశమంతా ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ సంవత్సరం పర్యావరణహితంగా, స్నేహ పూర్వకంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని అందుకు జివిఎంసి ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు, విద్యార్థులలో రసాయనాలు పూచిన ప్రతిములు వాడడం వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పిం చాలని, అందుకు ఆర్డబ్ల్యూఎస్, ఎన్జీవోస్, స్వచ్ఛంద సంస్థలు, ఉత్సవ కమిటీలు, కార్పొరేటర్లు, జివిఎంసికి సహకరించేందుకు ముందుకు వచ్చారన్నారు విత్తనాలతో కలిపి చేసిన వినాయక ప్రతిమలను ఉపయోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి జివిఎంసి కి సహకరించాలన్నారు. విత్త వినాయక ప్రతిమలు ఉపయోగించి ఆ ప్రతిములను ఇంటివద్దె నీటిలో నిమజ్జనం చేసి ఆ నీటిని పెరట మొక్కలలో వేస్తే కొన్ని రోజుల్లో మొక్కలు పుడతాయని పేర్కొన్నారు.

అలాగే వీధుల్లో నిర్వహించే గణేశ మండపాలు సంప్రదాయబద్ధంగా ఉండాలని, ప్లాస్టిక్ ఉపయోగించకుండా రోడ్లను తవ్వి మండపాలు నిర్మించకుండా ఉత్సవ కమిటీలు శ్రద్ధ తీసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ఎస్అర్ యు శ్రీనివాస్ రాజమణి, ఇతర ప్రజా ఆరోగ్యపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ



దిల్లీ: ఆర్-5 జోన్‌పై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టవద్దంటూ ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ధర్మాసనం స్పందిస్తూ.. ఆర్-5 జోన్ వ్యవహారానికి, రాజధాని అంశానికి సంబంధం ఉందా? అని ప్రశ్నించింది. దీనిపై ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ సంఘ్వీ వాదనలు విపించారు. "కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం కోసమే ప్రభుత్వం ఆ ప్రాజెక్టు చేపట్టింది. పట్టాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది. దీనిపై హైకోర్టు స్టే ఇచ్చింది" అని కోర్టుకు వివరించారు.

ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ.. "జస్టిస్ జోసెఫ్ ఉత్తర్వుల తర్వాతే హైకోర్టు విచారణ జరిపింది. విచారించాల్సిన అంశాలు చాలా ఉన్నందున తదుపరి విచారణ చేపడతాం" అని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. ఈ మేరకు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన ధర్మాసనం.. మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. ప్రతివాదులు కౌంటరు దాఖలు చేసిన తర్వాత మరో 3 వారాల్లో రిజాయిండర్ పిటిషన్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్‌లో చేపడతామని ధర్మాసనం వెల్లడించింది.

# అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర క్రీడాకారులు రాణించాలి

## - అందుకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పిస్తాం

## నగర్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి






విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర క్రీడాకారులు ఎదగాలని అందుకు అవసరమయ్యే మౌలిక వసతులు జివిఎంసి కల్పిస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఎంవిపి కాలనీ స్పోర్ట్స్ ఎరీనాలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ - 2023 ను జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయి కాంత్ వర్మ, జిల్లా షటిల్ బ్యాట్మెంటన్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ పల్లా శ్రీనివాసరావు, సిఎఫ్ఓ చుక్కల శ్రీనివాసరావు, ఆర్గనైజర్ కార్యదర్శి ఉష శ్రీ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రతి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. క్రీడల్లో పి వి సింధు హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలన్నారు. క్రీడల వలన మనసు ప్రశాంతత, శారీరక, మానసిక ఆందోళనలు తొలగిపోతాయని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 300 మంది చిన్నారులు సెప్టెంబర్ 3వ తేదీ వరకు క్రీడలలో పాల్గొంటున్నందున వారందరికీ మేయర్ అభినందనలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో జివిఎంసి పరిధిలోని ప్రతి జోన్లో క్రీడా మైదానంలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.




అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో అంతర్జాతీయ క్రీడలు ఆడేందుకు అన్ని మౌలిక వసతులు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను ఎంచుకొని అందులో రాణించాలన్నారు. నగర పరిధిలో స్వర్ణ భారతి స్టేడియం, బీచ్ రోడ్ లోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్, అలాగే అనకాపల్లి, గాజువాక ప్రాంతాలలోనూ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సు ఇండోర్ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమాణాలలో అభివృద్ధి పరిచేందుకు పెద్ద ఎత్తున ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. విశాఖ నగరానికి విచ్చేసిన ప్రతి క్రీడాకారులకు నికి జివిఎంసి స్వాగతం పలుకుతుందని కమిషనర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ వంశీకృష్ణ, సెక్రటరీ పల్లా శ్రీనివాసరావు తదితరులు క్రీడాకారులను ఉద్దేశించి ఉపన్యాసం ఇచ్చారు.

# ఏయూను సందర్శించిన అమెరికన్ కార్సులేట్ అధికారులు

## అమెరికన్ కార్నర్, ఫార్మశీ విభాగాల సందర్శన




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికన్ కాన్సులేట్ అధికారుల బృందం సందర్శించారు. హైదరాబాదులోని అమెరికన్ కాన్సులేట్ ప్రిన్సిపల్ కమర్షియల్ ఆఫీసర్ రాఘవన్ శ్రీనివాసన్‌తో కూడిన ముగ్గురు సభ్యుల బృందం ఏయూకు విచ్చేసారు. ముందుగా ఏయూలోని అమెరికన్ కార్నర్‌ను సందర్శించారు. ఇక్కడ కేంద్రం పనితీరు. చేపట్టిన కార్యక్రమాలు, ప్రగతిని అమెరికన్ కార్నర్ మెంటార్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ వివరించారు. గత రెండు సంవత్సరాల కాలంలో మెత్తం 80 కార్యక్రమాలు నిర్వహించామని, వీటిలో చాట్ విత్ డిప్లమాట్, ప్యానల్ డిస్కషన్, బుక్ రీడింగ్ సెషన్స్, విభిన్న అంశాలపై చర్చ కార్యక్రమాలను నిర్వహించినట్లు వివరించారు. ఏయూలోని అమెరికన్ కార్నర్ నిర్వహించిన కార్యక్రమాలు, ప్రగతిని ప్రశంసించారు. అనంతరం అంబేద్కర్ చైర్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యక్రమాలను తెలుసుకున్నారు. అనంతరం ఏయూ ఫార్మశీ కళాశాల, రసాయన శాస్త్ర విభాగం, ఏయూ ఫార్మ ఇంక్యుబేషన్ సెంటర్ ఎలిమెంట్‌లను సందర్శించారు. తన తాతగారు ఏయూ ఫార్మశీ కళాశాలకు వ్యవస్థాపకునిగా తొలి విభాగాధిపతిగా సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఫార్మశీ కళాశాలలో రాఘవన్ శ్రీనివాసన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూ అభివృద్ధిని వీసీ ప్రసాద రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, రీసెర్చ్ డీన్ ఆచార్య కె.బసవయ్య,ఆచార్య వి.సిద్దయ్య, ఆచార్య ఈశ్వర కుమార్, ఆచార్య రాంజీ, యుఎస్ కాన్సులేట్ కమర్షియల్ అడ్వైజర్ సునీల్ కుమార్, పొలిటికల్ అండ్ ఎకనామిక్ స్పెషలిస్ట్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరిని ఏయూ తరపున సత్కరించారు.

# నిరంతర సాధన ద్వారానే పోటీ పరీక్షలలో విజయం



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** నిరంతర సాధన, ప్రణాళికాయుతంగా లక్ష్యాన్ని చేరడం ద్వారా పోటీ పరీక్షలలో విజయం సాధించవచ్చునని యు పి ఎస్ సి విజేత డాక్టర్ రాణి సుష్మిత పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ సెంటర్ శు క్రవారం న ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు .ప్రతి విద్యార్థికి జీవితంలో ఏదైనా సాధించాలన్న లక్ష్యం ఉండాలని అది సాధించడానికి ప్రణాళికాయుత కృషి జరపాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజు తాము ఏ విషయంపై దృష్టి సారిస్తున్నాము అనే దానిపై వ్యక్తిగతంగా చార్ట్ ప్రిపేర్ చేసుకుని అందుకు అనుగుణంగా సమయాన్ని దేనికి ఎక్కువగా కేటాయిస్తున్నాము అనేది గుర్తించాలని సూచించారు . సివిల్ సర్వీస్ వంటి అత్యున్నత పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి నిరంతర సాధనే కీలకమని ఆమె పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరిలో వ్యక్తిగతంగా ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించి వెలికి తీసుకొచ్చే బాధ్యత స్వయంగా తీసుకోవాలని సూచించారు. సివిల్స్ లో అలాగే ఇతరత్రా పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే విషయపరిజ్ఞానంతో పాటు సందర్భోచితంగా విశ్లేషణాత్మకంగా ఆలోచించడం నేర్చుకోవాలి అన్నారు. సివిల్స్ వంటి పోటీ పరీక్షలను రాసేవారు లక్షల్లో ఉండగా అర్హత సాధించేవారు వేల సంఖ్యలో ఉండడానికి ప్రధాన కారణం సరైన సాధన లేకపోవడమేనని ఆమె పేర్కొన్నారు.

విద్యార్థులు తాము ఎంచుకున్న సబ్జెక్టులో లోతైన పరిజ్ఞానాన్ని పెంచుకోవడం, ప్రణాళికాయుతంగా అధ్యయనం చేయడం, లక్ష్యసాధనకు నిరంతర కృషి చేయడం ద్వారా ఏ రంగంలో అయినా రాణించడానికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అదర్ కెరీర్ అప్షన్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి. రవికాంత్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థుల ప్రశ్నలకు ఆమె సందేహాలను ఆమె నివృత్తి చేశారు.

# 2035 నాటికి 42.5 కోట్లకు విమాన ప్రయాణికులు

న్యూఢిల్లీ : 2035 నాటికి భారత్‌లో విమాన ప్రయాణికుల సంఖ్య 42.5 కోట్లకు చేరవచ్చని పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింథియా శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం ఈ సంఖ్య 14.5 కోట్లుగా ఉందని అన్నారు. అంతర్జాతీయ క్రీడాకారులు దృష్టి సారించేలా విమానయాన రంగం అభివృద్ధి సాధించిందని అన్నారు. కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండిస్ట్రీ (సిఐఐ) శుక్రవారం గ్వాలియర్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఏరోస్పేస్ కాన్ఫరెన్స్‌లో సింథియా మాట్లాడుతూ... ప్రాంతీయ కనెక్టివిటీ ప్రజల విమాన ప్రయాణాన్ని సులభతరం చేసిందని అన్నారు. ప్రస్తుతం నాలుగు ప్రాంతీయ విమానాశ్రయాలను ఏర్పాటు చేయగలిగామని చెప్పారు. ఈ సందర్భంగా దేశ పౌర విమానయాన రంగం సాధించిన సామర్థ్యాన్ని ప్రశంసించారు. అలాగే అంతర్జాతీయ క్రీడాకారులు భారత్‌ని ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. పౌర విమానయానాన్ని సేవగా, ఉత్పత్తిగా వృద్ధి చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. జులైలో దేశీయ విమానాల రాకపోకలు 25 శాతం పెరిగి 1.21కోట్ల మంది ప్రయాణికులకు చేరుకున్నట్లు అధికారిక సమాచారం.

# త్వరలో మరో స్వదేశీ యుద్ధనౌక.. ఇండియన్ నేవీ భారీ ప్రకటన




ముంబై: భారతీయ నేవీ మరో భారీ యుద్ధ నౌక ను స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేయనున్నది. చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్ దీనిపై ఇవాళ ప్రకటన చేశారు. స్వదేశీ యుద్ధనౌక తయారీ ఆర్డర్ కోసం భారతీయ నౌకాదళం ఉత్సుకతో ఉన్నట్లు ఆయన తెలిపారు. అడ్వాన్స్‌డ్ స్టీల్త్ ఫ్రిగేట్ మహేంద్రగిరి జలప్రవేశం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు.

ఇటీవల ఐఎన్ఎస్ విక్రాంత్‌ను స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన విషయం తెలిసిందే. కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో దాన్ని తయారు చేశారు. అయితే అదే తరహాలో మరో భారీ యుద్ధ నౌక నిర్మాణం కోసం ప్రిపరేషన్ జరుగుతన్నట్లు అడ్మిరల్ హరికుమార్ వెల్లడించారు. ఐఎన్ఎస్ విక్రాంత్ తరహాలోనే ఆ యుద్ధ నౌక ఉంటుందన్నారు. యుద్దనౌక నిర్మాణంలో కొచ్చిన్ నౌకాశ్రయం మంచి అనుభవాన్ని గడించినట్లు చెప్పారు. అయితే కొత్త యుద్దనౌక ఆర్డర్ కోసం ప్రిపరేషన్ జరుగుతుందన్నారు.

ప్రస్తుతం ఇండియా వద్ద రెండు యుద్ధ నౌకలు ఉన్నాయి. ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ ఆ జాబితాలో ఉన్నాయి. యుద్ధ విమానాలను మోసుకెళ్లగలిగే తొలి స్వదేశీ యుద్ధ నౌకను గత ఏడాది సెప్టెంబర్‌లో జలప్రవేశం చేయించారు.

# తిరుమల కాలినడక మార్గంలో మరో చిరుత..

## లక్షితను చంపిన ప్రాంతంలోనే తిరుగుతున్న పులి

తిరుమల: తిరుమల కాలినడక మార్గంలో చిరుత పులులు కలకలం సృష్టిస్తున్నాయి. అలిపిరి నడకమార్గంలో ఇప్పటికే నాలుగు చిరుతలను పట్టుకున్న అధికారులు.. మరో చిరుత పులిని గుర్తించారు. గత నెలలో పులిదాడిలో మరణించిన నెల్లూరు చిన్నారి లక్షిత మృతదేహం దొరికినచోటే ఈ ఐదో చిరుత తిరుగుతున్నట్లు గుర్తించారు. అలిపిరి కాలిబాట లక్ష్మీనరసింహ ఆలయం వద్ద సంచరించిన దృష్యాలు అక్కడ ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలో నమోదయ్యాయి. దీంతో అధికారులు దానిని పట్టుకోవడానికి ఏర్పాటు చేస్తున్నారు.

అలిపిరి మెట్లమార్గంలో మొత్తం ఐదు చిరుత పులులు తిరుగుతున్నట్లు టీటీడీ, అటవీ అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. వాటిలో ఇప్పటికే నాలుగు చిరుతలు బోనుల్లో చిక్కాయి. తాజాగా మరొకటి కనిపించడంతో దానిని కూడా వీలైనంత త్వరగా పట్టుకోవాలని నిర్ణయించారు. అయితే తిరుమల అడవుల్లో మొత్తం ఎన్ని చిరుత పులులు ఉన్నాయనే విషయం తెలియాల్సి ఉంది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com